ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -121 | పేజీలు - 08 | వెల - 03/- | మంగళవారం 12 ఆగస్టు 2025

# లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

## మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

- ఏపీ లాజిస్టిక్స్ కార్పొరేషన్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఆదేశం
- కుప్పం, అమరావతి సహా నాలుగు కొత్త విమానాశ్రయాల పనులు ప్రారంభించాలని సూచన
- పోర్టులను రాష్ట్రానికి ఆర్థిక వనరులుగా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా హార్బర్ల అప్‌గ్రేడ్‌పై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం



**అమరావతి,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** సరుకు రవాణాను ఒకే గొడుగు కిందకు తేవాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు. దీంతో ఆర్థికకార్యకలాపాలు పెరుగతాయని భావిస్తున్నారు. ఏపీతో పాటు- పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. దీంతో కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధి, మారి-టైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు తదితర అంశాలపై చంద్రబాబు చర్చించారు. పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు- సీఎం తెలిపారు. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను మిగతాది 2లో...



# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

## ఐటి, స్పోర్ట్స్ బిల్లులకు సభ మద్దతు



**న్యూఢిల్లీ,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. మిగతాది 2లో...

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

- ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ
- ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు



**న్యూఢిల్లీ,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారుమిగతాది 2లో...



# అణు బెదిరింపులకు భయపడం

- అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..
- అది వారికి పరిపాటేనని కౌంటర్

2లో.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

- మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రిక్రూట్‌మెంట్
- అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఫలితాలు
- ఈ మేరకు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి వెల్లడి




2లో.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

## బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ



2లో.

# జిల్లాల పేర్లు.. సరిహద్దుల మార్పు



- త్వరలోనే మంత్రుల కమిటీ చర్చ
- అభ్యంతరాలు మంత్రుల కమిటీ స్వీకరణ
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



**అమరావతి,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకునేందుకు.. సిద్ధం అయ్యింది. ఈ మేరకు రాష్ట్రంలో జిల్లాల పేర్లు మార్పు.. సరిహద్దుల మార్పులపై కసరత్తు చేస్తుంది. ఈనెల 13వ తేదీన మంత్రుల కమిటీ భేటి కానుంది. తాజాగా ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించడం, నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.మిగతాది 2లో...

# కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

- ముగ్గురు నిందితుల పాత్రపై ఆధారాలను పొందుపరిచిన సిట్
- ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని వెల్లడి
- గత జులై 19న తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన సిట్



2లో.

# హజ్-2026 యాత్ర కోసం 2649 దరఖాస్తులు

**కూటమి ప్రభుత్వం చర్యలతో భారీగా పెరిగిన హజ్ యాత్రికుల సంఖ్య**

**2019 తర్వాత ఏపీ నుండి అత్యధిక యాత్రికులు**

**విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం కు ప్రాధాన్యత**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**




**అమరావతి ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల తో హజ్-2026 యాత్ర కోసం 2649 మంది యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నారని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇందులో 2314 మంది అర్హులుగా గుర్తించబడ్డారని, 2019 తర్వాత ఏపీ నుండి హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఇదే అత్యధిక దరఖాస్తులని అమరావతి లో సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి నుంచి వెళ్లే వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. హజ్ -2025 యాత్ర కు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకొని, తదుపరి సాంకేతిక కారణాలవల్ల హైదరాబాద్, బెంగళూరు కేంద్రాల నుండి 72 మంది యాత్రికులు హజ్ కు వెళ్లడం జరిగిందన్నారు. దిగ్విజయంగా హజ్ పూర్తి చేసి వచ్చిన ఈ హాజీలకు ఒక్కొక్కరికి లక్ష ప్రకారం 72 మందికి మంజూరు చేయడం, 24 గంటల వ్యవధిలోనే వారి బ్యాంకు అకౌంట్లకు మొత్తాన్ని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని వెల్లడించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం పునరుద్ధరణ, హజ్-2026 కు దరఖాస్తు గడువు పెంపు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో గన్నవరం పునరుద్ధరణతోపాటు, దరఖాస్తు గడువును కేంద్ర హజ్ కమిటీ పొడిగించిందన్నారు. గడువు పెంపుతో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ను మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకునేందుకు ప్రభుత్వ విస్తృత ప్రచారంతో హజ్-2026 దరఖాస్తుదారుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధాన్యత ఎన్నుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో 128 మంది యాత్రికులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలవారని తెలిపారు. విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకుని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడంతో హజ్ %-% 2026 యాత్రికుల నుండి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకోవడానికి విశేషమైన స్పందన లభించిందని మంత్రి ఫరూక్ తెలిపారు. హజ్-2025 కు ఏపీ నుండి 1618 మంది హాజీలు వెళ్ళగా, వీరందరి సౌకర్యాల కోసం తెలంగాణ,కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2026 హజ్ కు విజయవాడ ఎంబార్కేషన్ పునరుద్ధరణ మరియు మొదటి ప్రాధాన్యతగా దీనికి విశేష స్పందన లభించడంతో కూటమి ప్రభుత్వం మరింత పకడ్బందీగా, విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. విజయవాడ నుండి వెళ్లే ప్రతి హజ్ యాత్రికునిపై అదనపు ఛార్జీల భారం పడకుండా రూ. లక్ష ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# జిల్లాలపేర్లు.. సరిహద్దుల మార్పు?

(మొదటి పేజి తరువాయి)

ఈ నేపథ్యంలో ప్రజల నుండి వినతులకు ఆహ్వానిస్తున్నట్లు- మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అయితే.. ఈ పేర్ల మార్పుతో జిల్లాల సంఖ్య పెరుగుతుందనే చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునఃవ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ.. పాటించకుండా అడ్డదిడ్డంగా చేశారని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. కానీ ఇప్పుడు నియమనిబంధనలతో మేధావుల సూచనల మేరకు జిల్లాల పేర్ల మార్పు.. సరిహద్దుల మార్పులకు పూనుకున్నట్లు- తెలిపారు. జిల్లా పేర్ల మార్పు విషయంలో కొత్తగా ఏర్పాటు- చేస్తున్న జిల్లాలకు పేర్లు పెట్టడంలోనూ వివాదాలు తలెత్తాయని మంత్రి చెప్పుకొచ్చారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లను మార్చాలంటూ.. వాటి సరిహద్దులు మార్చాలంటూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదే పదే విన్నవించుకున్నారని మంత్రి సత్యప్రసాద్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పరిష్కార మార్గాలను చూపేందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు- మరో ఆరుగురి మంత్రుల బృందంతో మంత్రుల కమిటీని కూటమి ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని గుర్తు చేశారు. కమిటీ- ఈనెల 13వ తేదీన మొదటిసారి సమావేశం కానున్నట్లు- పేర్కొన్నారు. కావున.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు.. జిల్లా, మండల, గ్రామాల పేర్లు మార్పు, సరిహద్దుల మార్పుపైన వారి వినతులను సచివాలయానికి వచ్చి జీవోఎం కమిటీకి సమర్పించవచ్చు అని వివరించారు. ఈ జీవోఎం కమిటీలో మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నీటి వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నట్లు- మంత్రి అనగాని వివరించారు. ప్రతి ఒక్కరూ జిల్లాల పేర్ల మార్పు విషయంలో తమ వినతులను.. అభ్యంతరాలను కమిటీకి అందిచాలని సూచించారు. వినతులను పరిశీలించిన అనంతరం వాటి ఆధారంగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులకు కమిటీ చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# అణు బెదిరింపులకు భయపడం

**అసిమ్ మునీర్ అణు వ్యాఖ్యలపై భారత్ ఘాటు స్పందన..**
**అది వారికి పరిపాటేనని కౌంటర్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** అమెరికా గడ్డపై నుంచి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ చేసిన అణు బెదిరింపులపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అణు ప్రగల్భాలు పలకడం పాకిస్థాన్‌కు పరిపాటి అని, మిత్ర దేశం భూభాగం నుంచి ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం విచారకరమని సోమవారం భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టంపా నగరంలో పాకిస్థానీ సంతతి ప్రజలతో జరిగిన ఒక సమావేశంలో అసిమ్ మునీర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. భవిష్యత్తులో భారత్‌తో యుద్ధం జరిగి, తమ దేశ మనుగడకే ముప్పు వాటిల్లితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. "మేము అణ్వస్త్ర దేశం. మేం మునిగిపోతున్నామని అనిపిస్తే, మాతో పాటు సగం ప్రపంచాన్ని తీసుకుపోతాం" అని మునీర్ హెచ్చరించినట్లు సమాచారం.ఈ వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. "ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యల విషయంలో అంతర్జాతీయ సమాజం తన సొంత నిర్ధారణకు రాగలదు. ఉగ్రవాద గ్రూపులతో అంటకాగే పాకిస్థాన్ సైన్యం చేతిలో అణ్వాయుధాల నియంత్రణ, భద్రత ఎంత వరకు పటిష్ఠంగా ఉందనే దానిపై ఉన్న సందేహాలను ఈ వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి" అని విదేశాంగ శాఖ తెలిపింది. ఇలాంటి అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, దేశ జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భారత్ స్పష్టం చేసింది.మరోవైపు, పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక బాధ్యతారహిత దేశమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా మద్దతు లభించినప్పుడల్లా పాకిస్థాన్ సైన్యం తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుందని, ఇది ఎప్పటినుంచో జరుగుతున్నదేనని వ్యాఖ్యానించాయి. పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం లేదని, అంతా సైన్యం నియంత్రణలోనే ఉందని ఈ వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయని, ఆ దేశంలోని అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే నిజమైన ప్రమాదం ఉందని ఆ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.సింధు నది జలాలపై భారత్ ఏదైనా ఆనకట్ట నిర్మిస్తే, దానిని పది క్షిపణులతో ధ్వంసం చేస్తామని కూడా మునీర్ హెచ్చరించారు. తమ వద్ద క్షిపణుల కొరత లేదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# 'పార్లమెంట్ టు ఈసీ'
# ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజి తరువాయి)

పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే



అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

(మొదటి పేజి తరువాయి)

ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలన్నారు. తద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో.. ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద నేషనల్ హైవేలు, రైల్వేలకు నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని.. సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. మచిలీపట్నం, మూలపేట, చినగంజాం తదితర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు- ఎన్ని చోట్ల ఏర్పాటు- చేసేందుకు అనువుగా ఉన్నాయో చూడాలని సీఎం సూచించారు. పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్యకారులకు ఇబ్బంది కలగకూడదన్నారు. కం-టైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో కం-టైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయిందని.. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం అన్నారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులకు ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు.ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారధ్యంలో ఏర్పాటు- అయిన సెలెక్ట్ కమిటీ- సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ- సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు- సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ పక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్స్ బిల్లును , నేషనల్ యాంటీ- డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభ సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం÷-ర వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# కీలక ఆధారాలతో రెండో ఛార్జ్ షీట్

**అమరావతి,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. తాజాగా ఏసీబీ కోర్టులో 200 పేజీలతో కూడిన రెండో ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది. ఈ ఛార్జ్ షీట్ లో ముగ్గురు నిందితుల పాత్రపై కీలక ఆధారాలను సిట్ పొందుపరిచింది. బాలాజీ గోవిందప్ప, ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి పాత్రలను వివరించింది. ఈ ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకౌట్, ల్యాప్ టాప్ లోని వివరాలను ఛార్జ్ షీట్ లో సిట్ అధికారులు పొందుపరిచారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో ధనుంజయ్ రెడ్డి అడుగడుగునా జోక్యం చేసుకున్నారని తెలిపారు. ముడుపులు ఎవరెవరి వద్ద నుంచి ఎంత తీసుకున్నారు? ఎవరెవరికి ఎంత చేరింది? అనే వివరాలను కూడా పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిలతో ఈ ముగ్గురు ఫోన్ లో మాట్లాడిన వివరాలను కూడా సేకరించినట్టు తెలిపారు. లిక్కర్ సిండికేట్ సమావేశాలకు ధనుంజయ్ రెడ్డి పలుమార్లు హాజరయినట్టు గూగుల్ టేకౌట్ సాక్ష్యాలను అటాచ్ చేశారు. బినామీ పేర్లతో పెట్టుబడులు కూడా పెట్టారని సిట్ అధికారులు తేల్చారు. గత జులై 19న 305 పేజీలతో సిట్ అధికారులు తొలి ఛార్జ్ షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదల

**అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో వివరాలు**

**అమరావతి,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** ఏపీ మెగా డీఎస్సీ తుది ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎపిలో ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు- పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు- తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు,
ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ పక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు- మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందవచ్చు. టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే -టె-ట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇవ్వడమైంది. ఈ అవకాశం రెండు రోజులు మాత్రమే ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

**బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

**హైదరాబాద్,,ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

రిపబ్లిక్

మంగళవారం 12 ఆగస్టు 2025

# ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

## - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**
దేశ సంస్కృతి సంప్రదాయాలను సంరక్షిస్తూ ప్రతి రంగంలో ఆర్ఎస్ఎస్ చేస్తున్నటువంటి సేవలు ప్రశంసనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక కర్నూలు నగర శివారులోని మునగాలపాడు వద్ద 10 ఎకరాల విస్తీర్ణంలో కేశవ స్మృతి మండలి నూతన భవన నిర్మాణానికి అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ విరజానంద స్వామి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సంస్థ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో కూడిన వారన్నారు. తను కూడా ఎనిమిదో ఏట నుంచి ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లేవాడినని తద్వారా క్రమశిక్షణ, మంచి నడవడిక ఆలబడ్డాయి అన్నారు. పిల్లలకు చిన్నప్పటినుంచే పెద్దలను గౌరవించే సంస్కృతి, దేశం పట్ల భక్తి అలవాడేలా సంస్థ ఎంతగానో కృషి చేస్తుందని టీజీ వెంకటేష్ అన్నారు. చిన్నప్పటినుంచే



పిల్లలలో క్రమశిక్షణ మంచి నడవడిక అలవాడితే తద్వారా సమాజం దేశం అభివృద్ధి చెంది బలంగా తయారవుతుందని అన్నారు. ప్రపంచంలో ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా సమాజ సేవకు అంకితమయ్యే సంస్థ ఏదైనా ఉందంటే అది ఆర్ఎస్ఎస్ మాత్రమేనని టీజీ వెంకటేష్ కొనియాడారు. సంఘ శాఖలో క్రమశిక్షణను అలవర్చుకుని తమ కుటుంబాలను కూడా వదులుకొని సమాజం కోసమే జీవితాలను అంకితం చేసిన వారిని ఎంతోమందిని కూడా ఇక్కడ చూడవచ్చు అని ఆయన అన్నారు. అటువంటి సంస్థ చేపట్టినటువంటి కార్యక్రమాల్లో తాము కూడా భాగం కావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు టీజీ వెంకటేష్ తెలిపారు. సంస్థ చేపడుతున్నటువంటి కేశవ స్మృతి మండలి నిర్మాణానికి తన తల్లి గారు అయినా దివంగత శ్రీమతి గౌరమ్మ గారి పేరు మీద ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు ఆయన తెలిపారు. ముందు ముందు కూడా ఆర్ఎస్ఎస్ సంస్థ చేపట్టే ఎటువంటి కార్యక్రమాల కైనా తనవంతుగా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని టీజీ వెంకటేష్ హామీనిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థలదాతలు శ్రీ భగవాన్ బాలసాయి సెంట్రల్ ట్రస్టీ రామారావు, ఆదర్శ అనంతయ్య, ఆర్ఎస్ఎస్ అఖిలభారత సేవా ప్రముఖ సెంథిల్, క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్, మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచి యోగా సాధన చేయండి

## - జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 10(రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులు తమ చిన్నతనం నుంచే యోగానుఅభ్యసించాలని తద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో అవుట్డోర్ స్టేడియం నందు జిల్లాస్థాయి యోగ పోటీలను జిల్లా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డిఈఓ శామ్యూల్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు దినచర్యలో యోగా సాధన భాగం కావాలని,దీని వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. అనంతరం టోర్నమెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సెప్టెంబర్ మొదటి వారంలో ద్వారకా తిరుమల లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా పోటీలకు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి మునిస్వామి, ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా యోగ సంఘం సభ్యులు లోకేష్, ఈశ్వర్ నాయుడు,లలన ప్రియ, విశ్వతేజ,అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయండి

**-నగరపాలక కమిషనరు పి.విశ్వనాథ్ - 20, 21వ సచివాలయాల అకస్మిక తనిఖీ**





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 10 (రిపబ్లిక్ న్యూస్)**
సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం ఆయన 20వ దండేగిరి, 21వ ఖడక్పుర సచివాలయాలను అకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రజల పట్ల జవాబుదారీతనంతో వారి మన్నులు పొందేలా పనిచేయాలని సూచించారు. ప్రజలను పదేపదే తిప్పుకోకుండా మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు. సచివాలయాల్లో ఏవైనా మౌలిక సదుపాయాలు అవసరూ ఉంటే పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏ.క్యాంపులో ఉన్న రెండు థీమ్ పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మలత రెడ్డి, ఇంచార్జీ ఎంఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఏఈలు జనార్ధన్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**
ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు...పార్లమెంటులోని పీ.ఎం కార్యాలయం లో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మరియు సహచర టిడిపి ఎంపీలతో ప్రధాన మంత్రిని కలిసిన ఎంపీ నాగరాజు ఆయనకి అభినందనలు తెలిపారు...ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ కి సంబంధించిన పలు విషయాల పై ప్రధాని మోదీ తో చర్చించారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 81 ఫిర్యాదులు.**

**- స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన . జిల్లా ఎస్పీ.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని.

కర్నూలు అశోక్ నగర్ కు చెందిన వినయ్ కుమార్ నా భార్యకు కడప రిమ్స్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని మోసం చేశాడని నంద్యాల పట్టణంకు చెందిన ప్రదీప్ ఫిర్యాదు చేశారు. ఆధార్ సెంటర్ ఇప్పిస్తామని చెప్పి కర్నూలు బుధవార పేట కు చెందిన బోయ రాజశేఖర్ రూ. 60 వేలు తీసుకొని మోసం చేశాడని మంత్రాలయం కు చెందిన వీరేష్ ఫిర్యాదు చేశారు.
పసుపుల , రుద్రవరం , నూతన పల్లె గ్రామాల రైతుల నుండి పసుపుల గ్రామం కు చెందిన పకిడి ఖాజా క్వింటాళ్ళల్లో పొగాకు కొనుగోలు చేసి అమ్ముకుని





డబ్బులు ఇవ్వకుండా పలువురు రైతులను మోసాలకు గురి చేస్తున్నాడని కర్నూలు మండలం, పసుపుల గ్రామం కు చెందిన సుల్తాన్ ఫిర్యాదు చేశారు.
మా 5 ఎకరాల పొలానికి వెళితే గుర్రం నాగన్న, వెంకటస్వామి, వెంకట్రాముడు, ఉపేంద్రలు కొట్టడానికి వస్తున్నారని సర్వే చేయించడానికి వారు సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామం కు చెందిన కనకమ్మ ఫిర్యాదు చేశారు.
కర్నూలుకు చెందిన రవీంద్ర అనే వ్యక్తి పాతబస్తీ, పూల బజారు కు చెందిన కొంతమంది మంది మహిళల నుండి ఆధార్ కార్డు , పాన్ కార్డు, సిమ్ కార్డు, ఫోటోలు తీసుకుని, ఒక్కొక్కరి కి రూ. 5 వేలు, 10 వేల మాదిరిగా ఇచ్చి బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేస్తూ వారికి తెలియకుండా వారి పేర్ల మీద ఏసీలు , టీవీలు , సెల్ ఫోన్ లు తీసుకొని మోసాలకు గురి చేస్తున్నాడని కర్నూలు , వడ్డే గేరికి చెందిన షేక్ సన ఫిర్యాదు చేశారు.
మాకు ప్రాణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని కర్నూలు మండలం, సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన చిట్టెమ్మ ఫిర్యాదు చేశారు.
ఫోర్జరీ పట్టదారు పుస్తకాలు తయారు చేసుకుని రాజు, మహేష్ అనే వ్యక్తులు ఆస్తి ని ఆక్రమించుకోవాలని నన్ను, మా నాన్నమ్మ ను కొట్టి చంపుతామని బెదిరిస్తున్నారని ఆదోని పట్టణం కు చెందిన రాహుల్ ఫిర్యాదు చేశారు.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.
ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా,సీఐ లు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరు మండలంలో భారీ వర్షం



**పొంగి పొర్లిన వాగులు వంకలు**

**కుందు ఉగ్రరూపం.. ఉప్పొంగి ప్రవహించిన**

**కనికెల వాగు, మద్దిలేరు, సంకల వాగు**

**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం**

**వందల ఎకరాల్లో నీట మునిగిన పంట పొలాలు**

**మోడల్ స్కూల్ కాంపౌండ్ వద్దకు చేరుకున్న వరద నీరు**

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం**

**హాస్టల్ విద్యార్థినీలను ఇళ్లకు పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు**



**బండి ఆత్మకూరు, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత రాత్రి నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు మండలంలో సోమవారం తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షంతో 94.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో మండలంలోని వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. మండలంలోని భోజనం గ్రామం మీదుగా ప్రవహిస్తున్న కుందూ నది వరద నీటితో ఉగ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో భోజనం, కాకనూరు గ్రామాల వద్ద వరద నీరు బ్రిడ్జిపై ప్రవహించడంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే భోజనం గ్రామంలోని కనికల వాగు ఉప్పొంగి ప్రవహించడంతో భోజనం, మాధవరం గ్రామాల మధ్య రహదారిపై వరద నీరు చేరి ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఇటు వైపు ప్రజల రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా వరద నీటితో లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాలు ఒక భోజనం గ్రామంలోనే సుమారు 300 ఎకరాలకు పైగా నీట మునిగి దెబ్బతిన్నాయి. వీటితోపాటు పరమటూరు, ఈర్నపాడు, సింగవరం, కాకనూరు, పెద్ద దేవలాపురం, సంత జూటూరు, పార్నపల్లి, ఏ.కోడూరు గ్రామాల సమీపంలోని లోతట్టు ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగి జలమయమయ్యాయి. అలాగే మండలంలోని ఈర్ణ పాడు గ్రామం వద్ద సంకల వాగు ప్రవహించడంతో రోడ్డుపై వరద నీరు చేరి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. వీటితోపాటు బండి ఆత్మకూరు సింగవరం గ్రామాల మధ్య ఉన్న మద్దిలేరు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు అవస్థలు పడాల్సి వచ్చింది.

### ఎరుకల కాలనీ జలమయం

గత రెండు రోజుల నుంచి గ్రామంలోకి పంట పొలాల నుంచి సాగునీరు వచ్చి ఇళ్లల్లోకి చేరడంతో అవస్థలు పడుతున్న ఎరుకలి కాలనీవాసులు భారీ వర్షం దాటికి మరింత అవస్థలు పడాల్సి వచ్చింది. ఏకంగా వర్షం నీరు ఇళ్లలోకి చేరి ఇంట్లో ఉన్న సామాగ్రి నీటి మునగడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారు ఇళ్లలో వంట చేసుకునేందుకు కూడా అవకాశం లేకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాలనీవాసులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో రామకృష్ణ వేణిలు ఇతర సిబ్బందితో కలిసి ఎరుకల కాలనీ సందర్శించి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా సూచించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట టిడిపి మండల ఇన్చార్జి ఉమ్మడి కృష్ణారెడ్డి ఉన్నారు.

**మోడల్ స్కూల్ కాంపౌండ్ వద్దకు చేరుకున్న వరద నీరు**
స్థానిక ఆదర్శ పాఠశాల కాంపౌండ్ వద్దకు వరద నీరు చేరుకోవడంతో ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ విద్యాశాఖ అధికారులకు సమాచారం చేరవేశారు. ఈ క్రమంలో తహసిల్దార్, ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి లు మోడల్ స్కూల్ వద్దకు చేరుకొని ఇక్కడి పరిస్థితిని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అక్కడున్న హాస్టల్ విద్యార్థినీలను ఇళ్లకు పంపించారు. కాగా మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రెవెన్యూ అధికారులు గ్రామాల్లో దండోర వేయించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకునే విధంగా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆదేశించారు.

### వాగుల వద్ద పోలీసుల గస్తీ

భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వద్ద పోలీసులు గస్తి నిర్వహించారు. ఎస్సై జగన్మోహన్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది మండలంలోని భోజనం, కాకనూరు, ఈర్నపాడు, సింగవరం గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీటితో ముందు జాగ్రత్త నిమిత్తం పోలీసులతో గస్తీ చేపట్టారు. ఎవరు అటువైపు వెళ్లకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

# స్కూల్ పిల్లల ప్రాణాలని కాపాడండి

**అధికారులకుఉప్పలపాడు గ్రామస్థుల విన్నపం**





**ఓర్వకల్లు ప్రతినిధి, (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 11)**
ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ కలదు ఊరు బయట ఉయ్యాలవాడ రోడ్డు నందు ఈ స్కూలు ఉన్నది కానీ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి పిల్లలకు తీవ్రమైన ఇబ్బంది ఉన్నది. ఏ స్కూలు ఊరికి మధ్యలో కుందూనది వాగు ఉన్నది, చిన్నపిల్లలు వాగు దాటుటకు ఇబ్బంది ఉన్నది దయచేసి అధికారులు దీనిపైన దృష్టి పెట్టి ఒకటి నుండి ఐదో తరగతి వరకు గ్రామంలో ఉన్న పాత ఎలిమెంటరీ స్కూల్ నందు శిథిల వ్యవస్థల్లో ఉన్న స్కూల్ అందులో కొత్త కొత్త బిల్డింగులు శాంక్షన్ చేయించి పిల్లల ప్రాణాలు కాపాడగలరని వేడుకుంటున్నాము గతంలోనే కర్నూలు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, ఒకటి నుండి ఐదో తరగతి వరకు దాదాపుగా 130 మంది పిల్లలు ఉన్నారు ఈ పిల్లలకు ప్రతిరోజు ఆ వాగు దాటడం చాలా ఇబ్బందిగా ఉన్నది గత రాత్రి కురిసిన వర్షానికి కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుంది ఏదైనా జరగరానిది జరిగితే ఇబ్బంది ఉంటుంది దయచేసి కొత్త బిల్డింగ్ చేయించగలరని అధికారులకు కోరుకుంటున్నాము ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అయ్య స్వామి గ్రామస్తులు తదితరులు అధికారులు కోరడం జరిగింది



# ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని
# హెూంమంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశాం

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడి -జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి అమిత్ షాతో సమావేశం**

**ఆర్డిటి పై కొన్ని వేల కుటుంబాలు ఆధారపడ్డాయన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్): ?** జిల్లాలో గత ఐదున్నర దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేసినట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, టిడిపి ఎంపీలతో కలిసి ఆయన ఆదివారం రోజు ఢిల్లీకి వెళ్లారు. సోమవారం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ వ్యవహారాల ఇన్చార్జ్ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలసి హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. జిల్లాలో ఆర్డిటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల్లో గురించి ఎమ్మెల్యేలు, ఎంపీలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ... ఆర్డిటి కోసం ఏపీలో ఉన్న ఎంపీలు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కలిసి కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు అన్ని అంశాలు వివరించామన్నారు. ఆర్డిటి లాంటి సంస్థ లేకుండా జిల్లాని ఊహించలేమని ఆయన అభిప్రాయపడ్డారు. విదేశీ విరాళాల ఆధారంగానే ఆర్డిటి సంస్థ నడుస్తోందని.. ఇలాంటి సమయంలో నిధులు ఆగిపోతే సేవా కార్యక్రమాలు కూడా ఉండవన్నారు. కొన్ని వేల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడి ఉన్నాయని దగ్గుపాటి అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ అంశం గురించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడారన్నారు. త్వరలోనే దీనికి సంబంధించి సానుకూల నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# జిల్లాలో ఏ ఒక్క మాత, శిశు మరణాలు జరగకూడదు

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**





**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఎక్కడ కూడా ఏ తల్లి బిడ్డకు జన్మినిస్తూ చనిపోకూడదని ఏ శిశువు జన్మింస్తూ మరణించ కూడదని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఆరోగ్య వైద్య అధికారిణి డాక్టర్ ఈబి.దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్.యుగంధర్ లతో కలసి ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ జిల్లాలో త్రైమాసికలో కూడేరు, నాగ సముద్రం, విడపనకల్లు, అంబేద్కర్ నగర్ యు పి హెచ్ సి నందు జరిగిన మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో ఎక్కడ కూడా ఏ తల్లి బిడ్డకు జన్మినిస్తూ చనిపోకూడదని ఏ శిశువు జన్మింస్తూ మరణించ కుండ వైద్య అధికారు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 4 మాతృ మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్స్ ఏ యన్ యం లు, ఆశా కార్యకర్తలు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఎందువల్ల చనిపోయారని వంటి అంశాలపై కలెక్టర్ చర్చించారు.మాతృ మరణం జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరువారాల నుండి ఆరు నెలలుపాటు తగిన జాగ్రతలు తీసుకోవాలన్న గర్భవతులు, బాలింతకు పూర్తి అవగాహన కల్పించని వైద్య ని ఆదేశించారు. మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖలో ఉన్న సూపర్వైజర్ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ లో మాతృ మరణాలు జరిగిన చోట తానే స్వయంగా వచ్చి విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్తహీనతతో బాధ పడకుండా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు వైద్యసేవలు అందించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయినా, హైరిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ స్త్రీలకు, తల్లి, బిడ్డ కు సంబందించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలతో గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని
# దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది..!

**కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు ప్రతి ఇంటికి తిరిగి వివరిద్దాం..!**

**కమిషన్ల కోసం కక్కృతి పడుతూ కనీసం నోరు కూడా మెదపని ఎమ్మెల్యే సునీత..!**

**" కార్యకర్తలతో కాఫీ" కార్యక్రమాన్ని త్వరలోనే చేపడుతా..!**

**తొలగించిన ఓట్లపై నిఘా ఉంచి తొలగించిన ఓట్లను, కొత్త ఓట్లను ఓటర్ల జాబితాలో చేర్చండి..!**

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండి పోరాడి విజయం సాధిద్దాం..**

**వైయస్సార్ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్):** హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేసి రైతుల అన్యాయం చేస్తున్నారు. వైయస్సార్ హయాంలో కూలీలు రైతులుగా మారితే.. చంద్రబాబు సునీత హయాంలో రైతులు కూలీలుగా మారుతున్నారు..!కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మానభంగాలు, దొంగతనాలకు తట్టుకుని ఎదురు నిలిచి పోరాడిన మన రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఆత్మకూరు మండలంలో "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.రాష్ట్ర రాజకీయల్లో విశేష చర్చకు కారణమైన అంశం ఈవీఎంలతో గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలను మోసం చేస్తూ, వాగ్దానాలు అమలు చేయకుండా దారుణ పాలన సాగిస్తోందని విమర్శించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీతో కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని, ఈ మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.ఆత్మకూరు , అనంతపూర్ రూరల్ మండలానికి పీఏబిఆర్ ద్వారా 90 కోట్లతో పైప్‌లైన్ పనులు వైస్సార్సీపీ హయాంలో 80 శాతం పూర్తి అయినా, మిగతా 20 శాతం ఎందుకు పూర్తిచేయలేకపోతున్నారో ప్రశ్నించారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేసి రైతులను అన్యాయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ హయాంలో కూలీలు రైతులుగా మారితే, చంద్రబాబు %-% సునీత పాలనలో రైతులు తిరిగి కూలీలుగా మారుతున్న దుస్థితి ఏర్పడిందని తీవ్ర విమర్శలు చేశారు.కమిషన్ల కోసం కక్కృతి పడే ఎమ్మెల్యే సునీత కనీసం ప్రజల సమస్యలపై నోరు కూడా మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మానభంగాలు, దొంగతనాలకు తట్టుకుని పోరాడిన రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని గర్వంగా పేర్కొన్నారు.తొలగించిన ఓట్లపై నిఘా ఉంచి, వాటిని తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చడం, కొత్త ఓట్లను చేర్చడం వంటి బాధ్యతలను పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎన్నికలకు సిద్ధమై, బలమైన పోరాటం చేసి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు.





# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**



**అనంతపురం,రాప్తాడు, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గం లోని ఆత్మకూరు మండల కేంద్రంలో వైయస్సార్ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ" ఆత్మకూరు మండల స్థాయి సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఓటు కోసం అపద్దపు హామీల మేనిఫెస్టోని రాష్ట్ర ప్రజలకు ప్రకటించి, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలం గడుస్తున్నా, ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబు కే దక్కుతుందని తెలియజేశారు. కానీ గత ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ క్యాలెండర్ ప్రకారం, చెప్పిన పథకాన్ని, చెప్పిన తేదీకి అమలు చేస్తూ, నేరుగా లబ్దిదారుల ఖాతాలకు బటన్ నొక్కి నగదు జమ చేసేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగులకు అందవలసిన బకాయిలు అందడం లేదని, రైతన్నలకు, మహిళలకు, విద్యార్థులకు, కర్షక-కార్మిక సోదరులకు, ఇలా ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగడం లేదని తెలియజేసారు. నియోజక వర్గ స్థాయిలో ప్రతి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జగనన్న హయాం లో జరిగిన సంక్షేమాన్ని-అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యం.పి.పి, సర్పంచులు, య%శీ%.పి.టి.సి.లు, వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్ మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీటీ కోసం హెూం మంత్రి అమిత్ షా ని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

## కేంద్ర మంత్రి, ఏపీ ఎంపీలతో కలిసి అమిత్ షాకి విజ్ఞప్తి

**-ఆర్డీటీకి విదేశీ విరాళాల అంశంపై చర్చ**

**జిల్లాకు ఆర్డీటి అందిస్తున్న సేవల గురించి వివరించిన నేతలు**

**-సానుకూలంగా స్పందించిన హెూం మంత్రి అమిత్ షా**





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్):**ఆర్డీటీ సంస్థకు ఏఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ కోసం అనంతపురం జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిశారు. గత కొన్ని నెలలుగా ఆర్డీటీకి విదేశాల నుంచి వచ్చే నిధులు ఆగిపోవడంతో ఆ సంస్థ అందించే సేవా కార్యక్రమాలపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో జిల్లా ఎమ్మెల్యేలు స్పందించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్ ద్వారా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు ఈ విషయంపై విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇది ఇంకా పెండింగ్ లో ఉండటంతో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్ర, దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ లు ఢిల్లీకి వెళ్లారు. అక్కడ జిల్లాకు చెందిన ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఏపీకి చెందిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ నందు టి.డి.ఎల్.పి నేత లావు కృష్ణదేవరాయలు మరియు ఏ.పీ ఎంపీలతో భేటి అయ్యారు. ముందుగా ఆర్డీటీ అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలకు వివరించారు. అనంతరం హెూం మంత్రి అమిత్ షాను ప్రత్యేకంగా కలిశారు. గత 50ఏళ్లుగా తీవ్ర కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఇక్కడ ప్రజల జీవన విధానం వారు తెచ్చిన మార్పులు.. ప్రస్తుతం కొనసాగుతున్న వైద్యం, విద్యకు సంబంధించిన సేవా కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జిల్లా ఎంపిలు, ఎమ్మెల్యేలు కూలంకశంగా వివరించారు. ఆర్డీటీ సేవలు ఆగిపోతే జిల్లాలో కొన్ని వేల కుటుంబాలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికే ఆర్డీటీ ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా.. అది పెండింగ్ లో ఉందని తెలియజేశారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్డీటీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూలమైన నిర్ణయం ఉంటుందని ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఆర్డీటీ అందించే సేవల గురించి అమిత్ షాకు పూర్తి స్థాయిలో వివరించామన్నారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**ఇచ్చిన హామీలను నెరవేర్చుంటే మంచి నాయకుడు అయి ఉండేవారుద**

**- మదనపల్లె వైసిపి ఇన్ చార్జ్ నిస్సార్ అహమ్మద్ విమర్శలు...**



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 11** మదనపల్లె మున్సిపాలిటీ 1,2 వార్డులలో నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మునూజ రెడ్డి, కౌన్సిలర్లు ఆద్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది.సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి లకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరించారు.అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల దుస్థితి దయనీయంగా ఉందన్నారు.రైతులకు ఎరువులు ఇచ్చే దిక్కు లేదని,గ్రామ గ్రామంలో,వీది,వీధిలో మద్యం మాత్రం ఏరులై పారుతోందని విమర్శలు గుప్పించారు.తెలుగుదేశం పార్టీ రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తే మనం గుడ్ బుక్ ద్వారా జగన్మోహన్ రెడ్డి 2.0 లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శివా రెడ్డి,భాను,పాల్ చంద్రశేఖర్,ఈశ్వర్ నాయక్,శారదా రెడ్డి,నర్సింహులు,నూర్,మేరీ మునిశేఖర్, చిన్నా,పవన్,మధు,రేవతి, నాగమణి,యూనస్, సాదిక్,మిలటరీ మల్లికార్జున,మహేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రిపబ్లిక్
మంగళవారం 12 ఆగస్టు 2025

## వైయస్సార్ పార్టీని వీడి టిడిపిలో చేరికలు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో, జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సీనియర్ వైయస్సార్ పార్టీ నాయకులు తిక్కల నాగేశ్వరరావు, తిక్కల వెంకన్న, తిక్కల సత్యం ల కుటుంబ సభ్యులు, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిమల్ల వెంకన్న ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పారదర్శక పాలన, వేగవంత మైన అభివృద్ధి, పేదలకు మేలు చేసే సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఇంజమూరి నాగేశ్వరరావు, పిన్నెల్లి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

### జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 11(రిపబ్లిక్ న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి అందిన ఆర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడు తూ ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శ కంగా విచారణ చేయాలన్నారు. పెండిరగ్ బియాండ్ ఎస్ఎల్ఏ రీఓపెనింగ్ లేకుండాఅర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత



గడువు లోపు పరిష్కారం చూపాల న్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు పెండిరగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్. లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కర వేదికకు వచ్చే వినతులను అధికారులు ఎప్పటికప్పుడు లాగిన్లో పరిశీలించి పరిష్కరించాల న్నారు. రీఓపెన్ కేసులను కూడా పూర్తిగా విచారణ జరిపి ముగిం చాలని, గడువులోగా వినతుల కు సమాదానాలు పంపాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అధికారులను ఆదేశించారు.

**126 ఆర్జీల స్వీకరణ:**

రెవెన్యూ శాఖకు సంబంధించి 36, పోలీస్ 20, డిఇఓ 16 విఎంసి 9, సర్వే 7 ఏపిసిపిడిసిఎల్ 5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు 4, విభిన్న ప్రతిభావంతలు 3, డిఎంహెచ్వో 3, డిఆర్డిఏ 3, పౌరసరఫరాలు 2, ఎంపిడిఓ 2, ఆర్ఐవో (ఇంటర్మీడియట్) 2, పశుసంవర్ధక, ఏపిఎస్డబ్ల్యు ఆర్ఇఐఎస్, డిసిహెచ్ఎస్, డిసివో (సహాకార శాఖ), జిల్లా జలవనరులు, ఎక్సైజ్ పోలీసు, మత్స్య, అటవీ, జిజిహెచ్, హౌసింగ్, పరిశ్రమలు, మైనారిటి, ఆర్అండ్బి, సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి ఒక్కొక్క ఆర్జీతో కలిపి మొత్తం 126 ఆర్జీలు స్వీకరించడం జరిగింది. ఇందులో 54 ఆర్జీలు స్వయం గాను 72 ఆర్జీలు అన్లైన్ ద్వారా స్వీకరించిన్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. కార్యక్ర మంలో డిఆర్ఓ ఎం.లక్ష్మీనర సింహం, గ్రామ, వార్డు సచివాల యాల ప్రత్యేక అధికారిజి.జ్యోతి, కేఆర్సిసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, ఎసిపి కె. వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీలో పనుల పండగ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)** రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు, విష్ణు ప్రియ నగర్లో ?36 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. ఈ పనులు 15వ ఫైనాన్స్ CRDA నిధుల సహాయంతో అమలు కానున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, 31వ వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ "31వ వార్డు కొత్తగా అభివృద్ధి చెందుతున్న వార్డు కనుక దీన్ని మోడల్ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో మున్సిపాలిటీ కృషి చేస్తోందని, ఇందులో ప్రజల కోసం ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, పార్కులు, ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం వంటి అన్ని



సదుపాయాలను కల్పించనున్నామని, అలాగే, ప్రధాన రహదారి విస్తరణ కోసం R & B మంత్రితో చర్చలు జరుపుతున్నామని, ఈ రహదారిని సెంటర్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేయబోతు న్నామని, స్కూల్ జోన్ అధిక ట్రాఫిక్ ప్రాంతాలను పరిగణన లోకి తీసుకుని విస్తరింపచేయా లని నిర్ణయించుకున్నామని, అవసరమైతే ప్రత్యేక నిధులను సమీకరించి ఈ ప్రధాన రహదారి విస్తరణ పనిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ "ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించడం మాకు ప్రాధాన్యం. ఈ పనులు పూర్తయ్యాక రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పరిశుభ్రమైన వాతావర ణం ఏర్పడుతుంది" అని అన్నారు. అలాగే ఆయన పేర్కొంటూ "మున్సిపాలిటీ చరిత్రలో 40 ఏళ్లలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున పనులు లేదా నిధుల మంజూరు జరగలేదు. ఇది పట్టణం రాష్ట్రంలో ఉన్న ఉత్తమ నాయకత్వం వల్లే సాధ్య మైంది. ఇది ప్రజల ప్రభుత్వమని నిరూపణ" అని అన్నారు. వార్డు కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు మాట్లాడుతూ "మన వార్డు అభివృద్ధి కోసం ఈ నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి, మున్సిపల్ చైర్మన్ కి కృతజ్ఞతలు. ఈ పనులు త్వరిత గతిన పూర్తవుతాయని నమ్ము తున్నాను" అని తెలిపారు.

స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ చందర్లపాడు జగ్గయ్యపేట జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థినీలపై లైంగిక వేధింపులు చేస్తున్న టీచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - (ఎస్ఎఫ్ఐ)




**నందిగామ ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ సుందరయ్య కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.గోపినాయక్ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పించే గురువులే విద్యార్థినీ లపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులుకు గురిచేస్తున్న టీచర్స్ పై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారు లు వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఎన్టీఆర్ జిల్లాలో కొన్ని పాఠశాలలో జరిగిన సోషల్ ఆడిట్ లో వచ్చిన ఫిర్యాదులపై విద్యా శాఖ అధికారులు స్పందించి లైంగిక వేధింపులకు పాల్పడిన టీచర్స్ నీ సస్పెండ్ చేయాలనీ కోరారు. ఉపాధ్యాయ వృత్తికే తలవంపులు తెస్తున్న వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం చాలని చర్యలు తీసుకోవాలని, జరిగిన ఘటనలపై జిల్లా విద్యా శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. గతంలో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలపై లైంగిక వేధింపు లకు పాల్పడిన టీచర్స్ పై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీనికి తోడు వారికి అండగా రాజకీయ నాయకులు, విద్యాశాఖ అధికారులు అండదండలతో వారు తప్పించు కొని ఇప్పటికి కూడా వారు పాఠశాలలో పని చేస్తున్నారనీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో మాట్లాడుతు ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని చెప్పారు. కానీ, ప్రభుత్వ పాఠశా లలో ఆధారాలతో సహా విద్యార్థి నిలు, వారి తల్లిదండ్రులు ప్రధా నోపాధ్యాయులకు ఫిర్యాదు చేసినప్పటికీ మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నందిగామ మండల కార్యదర్శి షేక్ కాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జునరావు, నరసింహా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కళాశాలలో ఉపన్యాసం, ఆటల పోటీలు పెట్టి బహుమతులు అందజేయండి

### 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని మదనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించేలా సన్నాహక సమావేశం నిర్వహించిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా....

**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 11**



మదనపల్లి పట్టణం బెంగళూరు బస్టాండ్ నందు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని మదనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించాలని గౌరవ మదనపల్లి శాసనసభ్యులు సీఎం షాజహాన్ బాషా గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల స్కూల్ మరియు ప్రభుత్వ ప్రైవేటు కళాశాల ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యంతో మరియు ఎంఈఓ,మెప్మా,వెలుగు,ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మూడు రోజులపాటు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మొదటి రోజు బైక్ ర్యాలీ రెండో రోజు జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ మూడవరోజు తెలుగు కలలు సంగీత మంగళ వాయిద్యాలతో కలిసి జండా వందనం అందరూ కలిసి చేయాలని పట్టణ ప్రజలు భారతీయ పౌరులు స్వచ్ఛందంగా రావాలని ఆహ్వానించిన గౌర మదనపల్లి శాసనసభ్యులు శ్రీ ఎం షాజహాన్ బాషా గారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విజయవంతం చేయాల్సిందిగా కోరారు...

# ప్రజా సేవ ప్రయాణం నయనానందం

### - స్పృహాప్తి, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు భేష్

### - ఆరోగ్య ఆంధ్ర సాకారానికి సమష్టి భాగస్వామ్యం అవసరం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)** సర్వేంద్రియానాం. నయనం ప్రధానమని, పేదల కంటి ఆరోగ్యాన్ని కాపాడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం నగరంలోని పటమట నల్లూరువారి కళ్యాణమండపంలో స్పృహాప్తి చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నయనం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టి కృషి అవసరమని. తొలి అడుగుగా 2029 నాటికి పేదరి కాన్ని నిర్మూలించాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ముందు కెళ్తోందన్నారు. ఈ మహాయజ్ఞం లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు. సమాజంలోని పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు స్పృహాప్తి చేస్తున్న కృషి అభినందనీయ మని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 200 మందికి పైగా కంటి పరీక్షలు చేయించు కున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లం ఆపరేషన్లు చేయడంతోపాటు మందులు అందించారు.




కార్యక్రమంలో ఫింగర్ ప్రింట్ బ్యూరో డీఎస్పీ ఆర్.శివారెడ్డి, స్పృహాప్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వి.భారతీదేవి, అమరావతి ఐ హాస్పిటల్ ఎండీ డా. శైలజ కేతినేని, స్పృహాప్తి బృంద సభ్యులు టి.మాధురి, డి.పద్మ, వి.లేపాక్షి, కంటి వైద్య నిపుణులు డా. వేణు తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలి,

### బిజెపి మెట్టుపల్లి పట్టణ శాఖ.





**మెట్టుపల్లి, ఆగస్టు 11- (రిపబ్లిక్ న్యూస్ )** హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలని మెట్పల్లి పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుండి 15వ తేదీ వరకు ప్రతి బూతులో తిరంగ యాత్ర నిర్వహించాలని కోరడం జరిగింది ముఖ్యఅతిథి హర్ గర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తిరంగ జండాను ప్రతి ఇంటికి పంపిణీ చేసి 12,13 తేదీల్లో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించాలి. ఈ యాత్రలో యువ మోర్చా సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలి ఇంకోక ముఖ్యమైన కార్యక్రమం స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలు లేదా అమర వీరుల స్తూపాల దగ్గర శుభ్రపరచి దీపాలు వెలిగించి వారి త్యాగాలను స్మరించాలని పట్టణ స్థాయి సమావేశా%శీ% నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అసెంబ్లీకన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్య లు ధోనికెళ్ళ నవీన్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు సు%శీ%కేటి విజయ్ కుడుకల రఘు సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షు లు జంగుల అనిల్ గౌడ్ సత్యనారాయణ గౌడ్ మద్దెల లావణ్య బొడ్ల నాగేష్ కార్యదర్శులు అరిగేలా రాకేష్ ముక్క నరేష్ నరసయ్య దండక మొగిలి పాక రాజయ్య కాదస్తుశ్రీనివాస్ గుంటుక హనుమాన్లు కోశాధికారి తల్లోజి భాస్కర్ బీజేవైఎం జిల్లా బొడ్ల నరేష్ బిజెపినాయకులు పాము పట్టి ఆనంద్ జెట్టి రూపేష్ ప్రదీప్ కలాలి రాజారెడ్డి సుంకే అశోక్ పుల్లసౌజన్య నేమూరి వరలక్ష్మి తప్పేట రజిని బీజేవైఎంనాయకులు గోప వేణి రమేష్ యాదవ్ కలిగోట శ్రీకాంత్ భీమ్నాథ్ విజయ్ గుండవేని శేఖర్ అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

**మదనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పేషెంట్లకు పాలు,పండ్లు పంపిణీ - రక్తదాన శిబిరంలో పాల్గొన్న నాయకులు,అభిమానులు**






**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 11** మదనపల్లిలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు శ్రీ బందెల గౌతమ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అభిమానులు,నాయకులు కలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మదనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న పేషెంట్లకు పాలు,పండ్లు, జ్యూస్,బ్రెడ్ అందించారు. అలాగే ఆయన పేరు మీద అన్నదాన కార్యక్రమం,రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తం ఉపయోగపడేలా చూడాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఆయన ప్రజలకు సేవ చేయడంలో ముందుంటాడని, ఐక్యమత్య స్వభావం కలవారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ నాయకులు మిద్దిపల్లి బాలాజీ,గూడూరు శివ, లక్ష్మీపతి,ప్రసాద్,శ్రీను పాల్గొనడం జరిగింది.



ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం



## భారీ వర్షాలకు క్యాద్గిర లో ఇల్లు కూలి ఎద్దు మృతి



**బషీరాబాద్ ఆగష్టు 11 ( రిపబ్లిక్ న్యూస్)**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కు ఇల్లు పై కప్పు కూలి ఓ కాడే ఎద్దు మృతి చెందిన ఘటన బషీరాబాద్ మండల పరిధిలోని క్యాద్గిరా గ్రామంలలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామస్తులు తెలిపిన విరాళాల ప్రకారం మహమ్మద్ హైమద్ అనే రైతు తన ఇంట్లో కాడేద్దు ను కట్టేశాడు.రైతు త ఇంట్లో ఎద్దును కట్టేసి వెళ్లిపోయాడు. రెండు రోజుల నుండి భారీ వర్షం కురవడంతో ఇల్లు పై కప్పు కూలిపోయి బండరాలు మీద పడి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. రైతు మహమ్మద్ హైమద్ వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. సుమారు రూ.60 వేల విలువ గల ఎద్దు మృతి చెందడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు బోరున విలిపించాడు. వ్యవసాయమే అధారంగా బ్రతుకుతున్న తనకు ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

## చలో తడ్కల్ మహాగర్జన సన్నాహక సభను విజయవంతం చేయాలి

### ఎం.ఎస్.పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్లేర్ మండలంలోని వివిధ గ్రామంలో కల్హేర్,బిబిపేట్, మార్డి,కృష్ణాపూర్, బాచేపల్లి, రాపర్తి, నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, నారాయణఖేడ్ ఇంచార్జ్ అబ్రహం పాల్గొని మాట్లాడారు.ఈ నెల 14న తడ్కల్ లో జరిగే సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తున్నారని పేర్కొన్నారు. ,వృద్ధులు వితంతువులు మరియు వికలాంగుల చేయూత పింఛన్ పెంచాలని మన నాయకుడు పోరాటం చేస్తున్నాడు . ఈ సభని పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఇంట్లో పెన్షన్ తీసుకుంటున్న ప్రతి పెన్షన్ దారులు కనీసం ఇంట్లో ఇద్దరు ఈ సభలో పాల్గొనాల్సిందిగా కోరడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు నారాయణ ఖేడ్ నాయకులు నర్సింలు మండల అధ్యక్షుడు బాబురావు, మండల నాయకులు,ప్రకాష్ .భూమేష్ ,నాయకులు మహేందర్, బండారి బాబు,బీబీపేట్ గ్రామ అధ్యక్షుడు బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రిపబ్లిక్ కథనానికి వెంటనే స్పందించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

### డెలివరీ అయిన మహిళను కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి






ప్రజా రిపబ్లిక్ తెలుగు దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
https://www.prajarepublic.Com

**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో దారుణం**

అంబులెన్స్ వెళ్లడానికి దారి లేక గర్భిణిని భుజాలపై 2 కిలోమీటర్ల దూరం మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు

మార్గ మధ్యలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11రిపబ్లిక్ న్యూస్
సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలం మున్యా నాయక్ తండలోకి అంబులెన్స్ వెళ్లేందుకు దారి లేక ఆశా వర్కర్ల సహాయంతో గర్భిణీ స్త్రీని 2 కిలోమీటర్ల వరకు భుజాలపై మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు
మార్గమధ్యలోనే ఆడబిడ్డకు జన్మనివ్వగా, అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు, ఆశా వర్కర్లు తమ గ్రామానికి రోడ్డు వేయాలని ఎన్ని సార్లు డిమాండ్ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మున్యా నాయక్ తండా వాస్తవ్యులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం మూనా తాండలో నిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకుంది ఒక గర్భిణీ మహిళ ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లేందుకు దారి లేక రెండు కిలోమీటర్లు ఆమె భర్త ఆమెను భుజాలపై మోసుకుంటూ తీసుకువెళ్లాడు ఈ సంఘటన చాలా దుర్మార్గం అని ఈ చేతగాని ప్రభుత్వం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి.మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూనా తండాకు బీటీ రోడ్డును సాంక్షన్ చేయించాలని టెండర్ కూడా వేయించానని తెలిపారు. ఈ చేతకాని ప్రభుత్వం ఈ దద్దమ్మ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఆ రోడ్డును వేయించగా నిర్లక్ష్యం చేయడం వలన ఈ దౌర్భాగ్యం ఏర్పడిందని తెలిపారు.కాంట్రాక్టర్లను బెదిరించి వారినీ కమిషన్ అడుగుతున్నారని వారు పనులు చేయకుండా వెళ్ళిపోతున్నారని ఈ కారణంగానే నియోజకవర్గంలోని ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని తెలిపారు.

## కేరళ (ఇ/మీ) హైస్కూల్ లో అల్బెండజోల్ మాత్రల పంపిణి





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సోమవారం రోజున నర్సరీ నుండి 10,వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ ప్రభుత్వ ఆదేశానుసారం నట్టల నివారణ కొరకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ బారి మాట్లాడుతూ ఈ మాత్రల ద్వారా నులి పురుగుల నివారణ జరిగి, పిల్లలు పోషకాహార లోపం నుండి తప్పించుకుంటారని, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంవో సమీనా తబస్సుమ్, సూపర్ వైజర్ నాగభూషణం, ఎంఎల్ హెచ్పి రమ్య, ఏఎన్ఎం బాలమణి, ఆశా వర్కర్లు రాజేశ్వరి, కావేరి, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఏ బారీ, ప్రిన్సిపాల్ శ్రీమతి సెలెన్ బారీ, ఛైర్మన్ ఎంఏ హాదీ, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలోనే పదవ తరగతి పరీక్ష సెంటర్ పెట్టాలని డిఇఓ అధికారులకు కు వినతిపత్రం అందజేత .




**సిరికొండ 11 ఆగస్టు ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**: సిరికొండ మండల కేంద్రంలోనే పదవ తరగతి పరీక్ష కేంద్రం నిర్వహించాలని, సిరికొండ మండలం కాంగ్రెస్ కార్యకర్తలు మరియు నాయకులు ఆదిలాబాద్ జిల్లా డి ఇ ఓ అధికారులకి వినతిపత్రం అందజేశారు. మేడం గారికినేడు సిరికొండ మండలం లో రాయిగూడ, రిమ్మ, కేజీవీబీ, సిరికొండ జడ్పీస్స్ స్కూల్ విద్యార్థులు పరీక్షల కోసం ఇచ్చోడ కు వెళ్ళుతున్నారు.సిరికొండ మండలం లోని మారుమూల గ్రామాలు 15 నుండి 40 కిలోమీటర్లు వరకు ఆటోలు,జీపులు,మోటర్ సైకిల్ లు పై ప్రయాణం చేసి పరీక్షలు రాస్తున్నారు కావున మ సిరికొండ మండల కేంద్రం లో అందుబాటులో ఉన్న జడ్పీస్స్, ఎంపీపీస్ స్కూల్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కావున మా విద్యార్థుల పై దయచేసి పరీక్ష కేంద్రం పెట్టాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంలో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్, సిరికొండ మాజి జడ్పీటీసీ కుంరం.చంద్రకళ రఘురామ్,మాజి సర్పంచ్ లు పెందూర్. అనిల్ కుమార్, ఆత్రం గంగాధర్, మాజి అధ్యక్షులు కంచం లక్ష్మణ్, పెందూర్ బీంరావ్,శత్రుఘన్, సంతోష్ పటేల్, సుంగు పటేల్, రాజు పటేల్,శాపి, తదితరులు పాల్గొన్నారు

## చింతకుంట బాలికల గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ.

### విద్యార్థులతో భోజనం చేసిన మంత్రి.దొడ్డుబియ్యం సరఫరాపై మంత్రి అడ్లూరి ఆగ్రహం

### డీ.ఎస్వో పై చర్యలకు సివిల్ సప్లై కమిషనర్‌కు ఆదేశాలు..







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (కరీంనగర్) ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**
కరీంనగర్ జిల్లా చింతకుంటలోని బాలికల గవర్నమెంట్ గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అకస్మికంగా సందర్శించి పలు సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా బాలికలతో కలిసి భోజనం చేసిన మంత్రి 15 రోజులుగా నాణ్యతలేని దొడ్డుబియ్యంతో వంట చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ నుంచి ఫిర్యాదు అందుకున్నారు.
ఈ విషయాన్ని తక్షణమే సీరియస్‌గా తీసుకున్న మంత్రి, కరీంనగర్ డీ.ఎస్.ఓ.తో ఫోన్‌లో మాట్లాడి తక్కువ నాణ్యత గల బియ్యాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారు.అనంతరం సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి,బాధ్యతా రహితంగా వ్యవహరించిన డీ.ఎస్.ఓపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించాలిని ఆయన స్పష్టం చేశారు.ఆశ్రమ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు సలహాలు సూచనలు ఇచ్చారు మెస్ పరిసరాల అభివృద్ధి అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం,అదనపు వాటర్ ప్లాంట్ నిర్మాణం,వారం రోజుల్లో స్టీల్ వంట పాత్రల ఏర్పాటు,స్కూల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం (ఆక్రమణ నివారణ కోసం),క్యాంపస్‌లో ఎలక్ట్రీసియన్ నియామకం అదేవిధంగా,విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం బాస్కెట్ బాల్ కోర్టు మరియు మైదానం అభివృద్ధికి మంత్రి అడ్లూరి హామీ ఇచ్చారు. తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి వారం లోపల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఎస్సి విద్యార్థుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదని,మా సీఎం స్పష్టమైన దృష్టి,సంకల్పమని ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఈ విదంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అధికారులు విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం





**రాయికల్ పట్టణం. ఆగస్టు11(రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం బాలికల ఉన్నత పాఠశాల లో ఈ కార్యక్రమం లో భాగంగా మండల వైద్యాధికారి సతీష్ కుమార్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, %వీూ% శుష్మ, విద్యార్థులకు ఆల్బండాజోల్ మాత్రలను పంపిణి చేశారు వైద్యాధికారి మాట్లాడుతూ మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేట్%ఝ% పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలలో ని 1- 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బండాజోలు మాత్రలను పంపిణి చేయడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమం లోCHO సాగర్ రావు, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, సామల్ల గంగాధర్, శివానందం, పారిపెల్లి గంగాధర్, సూపర్ వైజర్ శ్రీనివాస్, %ూచీమీ%, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

### 14 న సాయంత్రానికల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలి -ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అనంతపురము కలెక్టరేట్, ఆగస్టు 11,(రిపబ్లిక్ న్యూస్):**
ఈ నెల 15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లిఖార్జునుడు,రామ్మోహన్ లతో కలసి ఈ నెల 15 న పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశము నిర్వహించచారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 15 న జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు.
ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా ఈ నెల 14 సాయంత్రాని కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి చిన్న లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ నందు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, జెండా వందనం, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, కార్యక్రమం నిర్వహణ పూర్తి చేయాలని, ప్రోటోకాల్ ను అనంతపురము ఆర్డీఓ చూడాలని, తహసీల్దార్ అనంతపురం వారు సీటింగ్ ఏర్పాట్లను తదితర ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ,
పి డి డిఆర్డీఏ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం, అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను చేయాలని డి యం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పెరేడ్ గ్రౌండ్ నందు పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు ఉండేలా చూడాలని, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల కు సంబంధించి 14 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖ ఏపీఎంఐపి, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, చేనేత మరియు జౌళి శాఖ, పథక సంచాలకులు డిఆర్డిఏ – వెలుగు, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ,అటవీ,విద్యుత్, రెవిన్యూ,రెడ్ క్రాస్,గిరిజన సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని. స్వచ్ఛ్ ఆంధ్ర పై మున్సిపల్ , పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, పథక సంచాలకులు డ్వామా, విద్యాశాఖ శకటాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. కమాండెంట్ యం సి సి వారు యం సి సి స్కౌట్ స్టూడెంట్స్ ను మొబిలైజ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్లుప్తంగా స్పీచ్ తయారీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ పర్యవేక్షణ సమాచార పౌర సంబంధాల చేయాలని, నిరంతర పవర్ సప్లై ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవ్వరికి కేటాయించిన పనులను వారు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశం నందు ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హౌసింగ్ పిడి శైలజ, డిటిసి వీర్రాజు, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీనివాసరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.ఆత్మారావు, డిఈఓ ప్రసాద్ బాబు, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్,
శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా....

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**మెట్టుపల్లి: ఆగస్టు 11, (రిపబ్లిక్ న్యూస్)**
కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విద్రోహ దినం అయినా సెప్టెంబర్ ఒకటో తేదీన పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించబోతున్నట్లు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెట్ పెల్లి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎ రాజేందర్ రావు గారి పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ,58 లను అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు గారి సేవలను కొనియాడారు అనంతరం రాజేందర్ రావు ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజన్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధు చంద్రా మండల శాఖ అధ్యక్షులు బాలకిషన్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గణేష్ చిన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించునున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకలు : శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం

**పుంగనూరు ప్రతినిధి 11 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని, ఎవరైనా అభిషేకం చేపించవలసిన భక్తాదలు ఉంటే ముందుగా ఆలయ అర్చకులు సంప్రదించాలని అర్చకులు, గ్రామస్తులు తెలిపారు. ఉదయం 6 గంటలకు శ్రీ స్వామివారి మూలవిరాట్లకు పల పంచామృతాభిషేకం,7:30 కు మహా మంగళహారతి ఉంటుందని అలాగే సాయంత్రం 4 గంటలకు దేవస్థానం నందు ఉట్లోత్సవం కార్యక్రమం ఉంటుంది, 6 గంటలకు ఆకాశ దీపారాధన మరియు స్వామివారి బ్రహ్మోత్సవం జరుపబడును తర్వాత 7 గంటలకు దీప స్తంభము నందు ఆకాశ దీపారాధన ప్రతిష్ట కార్యక్రమం జరుపబడును కావున చౌడేపల్లి భక్తాలలో అందరూ కలిసి అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొనాలని కోరారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలసిన చౌడేపల్లి నాయకులు

**పుంగనూరు ప్రతినిధి 11 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**



భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి. వి. యన్. మాధవ్ చిత్తూరులో పర్యటన బిజెపి కార్యకర్తల సమావేశం లో చౌడేపల్లిలో పలు అభివృద్ధి పనులు ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళడమైనది, అలాగే పుంగనూరు నియోజక వర్గంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ పాలక మండలి నందు భారతీయ జనతా పార్టీ తరపున ముగ్గురు సభ్యులకు అవకాశం కల్పించాలని నివేదిక ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గందోడి ప్రవీణ్ కుమార్, మండలాధ్యక్షులు కడియాల మనోహర్, ఉపాధ్యక్షులు కుమ్మరి రెడ్డెప్ప,యస్సి సెల్ అధ్యక్షులు శేఖర్ బాబు, పొదలపల్లి రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం...

**రాయికల్ రురల్ ఆగస్ట్ 11 (రిపబ్లిక్ న్యూస్)**



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం వద్దే లింగాపూర్ గ్రామంలో 1, 2, 3. అంగన్ వాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో మూడు సంవత్సరముల నుండి ఆరు సంవత్సరముల పిల్లలందరికీ భోజనం చేసిన తర్వాత ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు వేయడం జరిగింది.. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ నులిపురుగుల వల్ల వ్యాపించే వ్యాధుల నివారణలో పరిశుభ్రత కీలకమని ఆమె అన్నారు.. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఏఎన్ఎం దేవలక్ష్మి, అంగన్వాడి టీచర్లు పాలకుర్తి గంగజల, నన్నపు రాజు రమాదేవి, ఆశా కార్యకర్తలు భూక్య జమున, వంగ లక్ష్మీనర్సు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ నిర్బంధం నుంచి విముక్తి కల్పించాలి: వైఎస్ఆర్సిపి

### అమ్మలగన్న అమ్మ శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి ఆశీస్సులు మిథున్ రెడ్డి గారి మీద ఉండాలని పూజలు







**పుంగనూరు ప్రతినిధి 11 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**

చిత్తూరు జిల్లాలో అతిపెద్ద రెండవ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ తల్లికి దిగుపల్లి పంచాయతీ నాయకులు 1,116 టెంకాయలు అమ్మవారికి సమర్పించి అమ్మవారి ఆశీస్సులు ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మీద ఉండాలని ప్రార్థిస్తూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాభూషణం రెడ్డి మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ తల్లికి ఈరోజు మన మండలం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అందరూ మన ప్రియతమ పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిచ్చున్ రెడ్డి గారిని అక్రమ నిర్బంధం నుంచి విముక్తి కలిగించాలని, అంతే కాకుండా కోర్టు సౌకర్యాలు కల్పించినప్పటికి కూడా అవి అమలు చేయకుండా ఆయనను ఇబ్బంది పెడుతున్నారని, అమ్మవారి ఆశీస్సులు మిథున్ రెడ్డి పై ఉండాలని బోయకొండ గంగమ్మ తల్లికి ఈరోజు మండల వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ప్రార్థిస్తున్నాము అని చెప్పారు. మాజీ రాష్ట్ర యువకపునాడు అధ్యక్షులు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ ఈరోజు బోయకొండ అమ్మవారి ఆశీస్సులతో రాజంపేట పార్లమెంటరీ నుంచి మూడుసార్లు గెలుపొందిన మన హ్యాట్రిక్ ఎంపీ మిథున్ రెడ్డి గారి అక్రమ అరెస్టుకు నిరసనగా అదేవిధంగా, అమ్మవారి దయతో మిథున్ రెడ్డి గారిని తొందరగా విడుదల చేయాలని, మిథున్ రెడ్డి గారికి రేపు జరిగే కోర్టులో వాదనలో అన్నకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తూ, ఈరోజు మన దిగవపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో 1,116 టెంకాయలు కొట్టడం జరిగింది. మిథున్ రెడ్డి గారు ఈ కొండకు చాలా సేవ చేశారు,అమ్మవారి సేవలో ఎంపీ మిథున్ రెడ్డి గారు ఈ రోడ్లు, కోనేరు, కార్యాలయం ఎంపీ నిధులతో వాళ్ల తండ్రి గారు పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి సహకారంతో అభివృద్ధి చేశారు. ఇంత సహాయం చేసిన వారి కుటుంబానికి మనమందరం కూడా రుణపడి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, లడ్డూ రమణ, పాలగంగిరెడ్డి,మునికృష్ణ నాయుడు, జిఆర్ఎస్ రమణ, శంకరప్ప, ఓబుల్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, ప్రసాద్ నాయుడు, చరణ్, వెంకట్ రెడ్డి, షంషీర్, శ్రీరాములు, సుబ్రమణ్యం, నవీన్, గంగాధర, చెంగారెడ్డి, గిరిబాబు, రమేష్ రెడ్డి, రెడ్డప్ప, విజయ్ మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకు కేటాయించాలి

### : వాల్మీకి మహాసేన డిమాండ్

**పుంగనూరు ప్రతినిధి ఆగష్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**

వాల్మీకి మహాసేన వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు అమ్మవారికి వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకిలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. అంతేకాక వాల్మీకి మహాసేన 2012 సంవత్సరం నుండి ఎన్నో ధర్నాలు రాస్తారోకోలు నిరవధిక సమ్మెలు కలెక్టరేట్ ముట్టడి, కార్యక్రమాలు చేశారు. అతి తక్కువ కాలంలోనే ఎన్నో ఉద్యమాలు వాల్మీకుల చేశారు. వాల్మీకి మహాసేన న్యాయమైన కోరిక ప్రభుత్వ పాలకులు అధికారులను డిమాండ్ చేస్తుంది.

వాళ్ల స్వార్థం కోసం వాల్మీకుల కు బోయకొండ చైర్మన్ పదవిని ఇస్తాం అంటున్నారే తప్ప ఇచ్చిన దాఖలాలు లేవు



పదవి కావాలంటే అధికారం కావాలంటే ఆర్థికంగా డబ్బు ఉండే వాళ్లకు పదవి ఇస్తున్నారే తప్ప మా వాల్మీకులకు న్యాయం చేయలేదు ప్రస్తుత ప్రభుత్వం కూటమి పార్టీ లకు సేవ చేసే ఎంతోమంది వాల్మీకులు పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటికీ 90 శాతం పార్టీలోనే కొనసాగుతున్నారు .ఇలా మా మా వాల్మీకులు ప్రతి పార్టీకి బలోపేతానికి ఉపయోగపడుతూనే ఉన్నారు ఎన్ని ప్రభుత్వాలు మారిన మా వాల్మీకులకు న్యాయం చేకూరలేదు. బోయల ఆరాధ్య దైవమైన బోయకొండ చైర్మన్ పదవిని వాల్మీకి బోయ తలారి కులాల వారికి ఇవ్వాలని వాల్మీకి మహాసేన డిమాండ్ వాగుల్మీకుల యొక్క మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. బోయకొండ చైర్మన్ పదవిని వాల్మీకి బోయలకే ఇస్తారని వాల్మీకి మహాసేన ఆశిస్తుంది అలా చేయని యెడల పల్లె గ్రామాల నుండి పట్టణాలు జిల్లాలు కలుపుకొని ప్రతి వాల్మీకి బిడ్డ తెగించి ఉద్యమాలు, ధర్నాలు, చేసి అయినా సరే చైర్మన్ పదవిని దక్కించుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాల్మీకి మహాసేన రాష్ట్ర వ్యవస్థాపకులు ముత్తారాశి హరికృష్ణ మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు అన్నమయ్య జిల్లా డాక్టర్ దేవరెంటి సుధాకర్, వాల్మీకి మహాసేన నాయకులు చంగల్ రాయుడు, మిద్దింటి రవి కిషోర్, బొంత శ్రీనివాసులు, బొంత గోపాల్, చిప్పిలి చినరాయుడు, లింగ చలపతి, నాని, సుదర్శన్, అంజి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**- జైపూర్, భీమారం కేజీబీవీలోని విద్యార్థినిలు ఎదురుకుంటున్న ఫంగల్ ఇన్ఫెక్షన్ సమస్యను పరిష్కరించాలి.**

**- విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన (ఎస్ఎఫ్ఐ) నాయకులు**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11. (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లను ఉన్నత అధికారులు తక్షణమే సందర్శించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా జైపూర్, కేజీబీవీలోని, భీమరం కేజీబీవీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థినీలు సుమారు 30 మందికి పైగా విద్యార్థినిలు, ఫంగల్ ఇన్ఫెక్షన్ భారీన పడి చాలా ఇబ్బందులతో బాధపడుతున్నారని, జిల్లా కలెక్టర్ కి (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గత కొంత కాలంగా కొంత మంది పిల్లలకు ఇన్ఫెక్షన్ ఎక్కవ అవ్వడంతో తీవ్రమైన నొప్పితో విపరీతమైన మంట తటుకోలేక ఏడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది విద్యార్థినిల తల్లదండ్రులు వైద్యం చేయించదానికి ప్రైవేట్ గా వెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా



పోయింది. ట్రీట్మెంట్ తీసుకోని మళ్ళీ హాస్టల్ వచ్చిన తర్వాత ఇన్ఫెక్షన్ ఎక్కువ అవ్వడంతో ఎవరికీ చెప్పాలో అర్థం అవ్వక విద్యార్థినిలు, సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరం చదువుతున్న 10వ తరగతి విద్యార్థినిలు కూడా ఈ సమస్య తేలేత్తడంతో సరిగా చదువుపై దృష్టి పెట్టలేకపోతున్నారు, వారు రోజు రోజుకి చాలా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకి గురవుతున్నారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్, కేజీబీవీ డిపార్ట్మెంట్ అధికారులు హాస్టల్ ను సందర్శించి విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, ఇన్ఫెక్షన్ కి సంబంధించి మెరుగైన వైద్యం అందించాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మంచిర్యాల జిల్లా కమిటిగా కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, నస్పూర్ మండల కమిటి సభ్యులు హర్ష, ప్రదీప్, నిక్షిత తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ కాలేజి హాస్టల్ ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతిపత్రం ఇచ్చిన పిడి ఎస్ యూ నాయకులు**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11. (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**




మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ కేంద్రంలో ఎస్సీ బాయ్స్, గర్ల్స్ కాలేజ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీ ఎస్ యూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. చెన్నూరు మండలం కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చదివే విద్యార్థులు కాలేజీ హాస్టల్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గర్ల్స్ కాలేజ్ హాస్టల్ లేక అమ్మాయిలు గ్రామీణ ప్రాంతాల నుండి రావాలంటే ఇబ్బంది, పడాల్సిన పరిస్థితి ఉన్నది. చెన్నూరులో కాలేజీ బాయ్స్ హాస్టల్ కొరకు బీసీ హాస్టల్ ఒక్కటే ఉన్నందున ఎస్సీ క్యాటగిరి విద్యార్థులకు ఇబ్బంది అవుతుంది. కావున విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెన్నూరులో కాలేజీ హాస్టల్ ఏర్పాటు చేయాలని, పీడీ ఎస్ యూ విద్యార్థి సంఘంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.సికిందర్, నాయకులు కె. కార్తీక్ పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనలో జగిత్యాల్ జిల్లా పోలీసుల అద్భుతం

**రాయికల్ పట్టణ%శీ%. ఆగస్టు 11.( రిపబ్లిక్ న్యూస్)**




జగిత్యాల్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నిల్వ మరియు వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టినా పోలీసుల కృషికి గుర్తింపుగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ శ్రీ సందీప్ శాండిల్య ఐపిఎస్ గారు నగదు రివార్డు ప్రకటించి జిల్లా పోలీసులను అభినందించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ చేపట్టిన చర్యలు, గంజాయి రవాణాదారులపై నిర్వహించిన ఆకస్మిక దాడులు, వారి అరెస్టులు మరియు మాదకద్రవ్యాల స్వాధీనం లో కఠిన చర్యలు తీసుకున్న జిల్లా పోలీసుల పనితీరును తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ శ్రీ సందీప్ శాండిల్య ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించిన సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు మరియు సిబ్బందికి అట్టి నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. గంజాయి నిర్మూలనలో కీలక పాత్ర పోషించి వాటి రవాణాను మరియు నిల్వ మరియు వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న అధికారులకు మరియు సిబ్బంది ఎస్పి గారు ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ఇంకా కఠినంగా వ్యవహరిస్తూ రానున్న రోజుల్లో గంజాయిని పూర్తి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తూ గాంజా రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి కృషి చేయాలని కోరారు.

## చెట్లు నరికివేత పై మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం

**రాయికల్ పట్టణం ఆగస్ట్11 (రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో గల గాంధీ విగ్రహం దగ్గరలో చెట్లు నరికివేస్తుండగా స్థానికులు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు

విషయం:- రాయికల్ పట్టణంలో రోడ్డుకోజ్ ఇరువైపులాగాంధీ విగ్రహం వద్ద మరియు భారత్ గ్యాస్ ఎదురుగా ఉన్న చెట్లను నరికి వెళ్తున్నారు. చెట్ల వలను ఎనర్జీ హని జరుగుతుంది. మరియు కమిషనర్ అయిన మీ వద్ద పర్మిషన్ తీసుకున్నారా మరియు సార్లు ఏ విధంగా చెట్లను నరికి వెళ్తున్నారూ? చెట్లకు వరికివేత వలన పర్యావరణానికి మానవ ఆరోగ్యానికి ఎన్నో నష్టాలు కలుగుతాయి. వాతావరణంలో మార్పులు నేలకుత నీటి కాలుష్యం జీవన వైవిధ్యానికి హాని వంటి సమస్యలు వస్తాయి. చెట్ల వేర్లు నేలను బంధించి ఉంచుతాయి. చెట్లను నరికివేయడం వలన నేలకోత ఎక్కువగా ఉంటుంది. ఇది ఇలా నరకడం కొనసాగిస్తే చెట్ల నుండి కార్బన్ డయాక్సైడ్ పిల్చరవి ఆక్సిజన్ విడుదల చెప్తాయి. చెట్లను నడివేయడం వలన పాత్రని కార్బన్ డయాక్సైడ్ పరిమాణం పెరిగి ప్లేబల్ వార్మింగ్ మరియు వాతావరణ మార్పులను దారి తీస్తుంది ఒక్క చెట్లును నరికివేత వంద చెట్లను నాటి వింధంగా చర్యతీసుకోవాలని కోరుచున్నాం

రాయికల్ మండల పట్టణంలో లో వేల సంఖ్యలో చెట్లను నాటించా గలరు అని విజ్ఞప్తి చేస్తున్నాం






## యూనియన్ బ్యాంక్ ఇండియా ద్వారా వ్యవసాయ రుణాలు



**రాయికల్ పట్టణం. ఆగస్టు 11.( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గల యూనియన్ బ్యాంక్ ఇండియా ద్వారా వ్యవసాయ రుణాలు ఇస్తున్నామని తక్కువ వడ్డీతో ఇ స్తున్నామని మేనేజర్ నరేష్ అన్నారు

ఒక ఎకరానికి 45 నుండి 50 వేయిలా వరకు రుణాలు ఇస్తున్నామని అలాగే బంగారంపై అతి తక్కువవడ్డీ తో మరీ ఇతర బ్యాంకులో కన్నా తక్కువ వడ్డీతో ఇస్తున్నామని నరేష్ అన్నారు

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని

# మంత్రి ఫరూఖ్ కు వినతి పత్రం

## సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూఖ్ ..



**నంద్యాల ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు సోదరులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులతో పాటు,ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వాలని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ మంత్రి ఫరూఖ్ ను కోరారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన కూడా అర్హులైన పాత్రికేయులకు నేటికీ క్రొత్త అక్రిడేషన్ లు ఇవ్వలేదని,ప్రభుత్వం మూడు మాసాలకు ఒకసారి పొడిగిస్తూ వస్తుందని,ఈసారి పొడిగించకుండా క్రొత్త అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయ ప్రకాశ్ నారాయణ మంత్రికి విన్నవించారు.
గత ప్రభుత్వం వల్ల ఎంతో మంది అర్హులైన పాత్రికేయులు అక్రిడేషన్ సౌకర్యం కోల్పోయారని,కూటమి ప్రభుత్వం రాకతో అందరికీ కొత్త అక్రిడేషన్ లు వచ్చేలా చూడాలని వారు మంత్రిని కోరారు.అలాగే జర్నలిస్ట్ లకు యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని,అంతే కాకుండా ముఖ్యంగా రాష్ట్రంలోని పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారాయని అన్నారు.ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు,ఇంటి నిర్మాణానికి సహకరించాలని మంత్రిని కోరారు.
అంతే కాకుండా దీర్ఘకాలికంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
50 సంవత్సరాలు నిండిన ప్రతి పాత్రికేయునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.
ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ కూడా జర్నలిస్టులు అందరికీ అందేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక జీ.ఓ ను విడుదల చేయించాలని విన్నవించారు.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.అక్రిడేషన్ కమిటీలో అన్ని యూనియన్ల ప్రాధాన్యత కల్పించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులందరికీ ప్రభుత్వమే ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.నంద్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయుటకు 20 సెంట్ల స్థలాన్ని కేటాయించి నూతనంగా ప్రెస్ క్లబ్ నిర్మించాలని మంత్రిని కోరడం జరిగిందని అన్నారు.న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ పాత్రికేయుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ లో 50% రాయితీ కలెక్టర్ తో మాట్లాడి నంద్యాల జిల్లాలో ఉన్న పాత్రికేయుల పిల్లలకు రాయితీ కల్పించే విధంగా చూస్తానని అన్నారు. అలాగే త్వరితగతిన పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువా బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,సభ్యులు విజయానంద్,రాజ్ కుమార్,రావూఫ్,మోహన్, విజయ్,తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మనస్సులు పులకరించే రోజు ఎప్పుడు: బొజ్జ



**నంద్యాల ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్) :**
హంద్రీనీవా ప్రధాన కాలువలో 3250 క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని చూసి తన "మనసు పులకరించిందని" ఎక్స్ ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటన నేపథ్యంలో హంద్రీ - నీవా పూర్తి ఆయకట్టుకు నీరు అందించి "రైతుల మనస్సులు" కూడా ఆనందంతో పులకరించేలా ముఖ్యమంత్రి కార్యాచరణ చేపట్టాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ...
40 సంవత్సరాల క్రితం 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో ప్రారంభమైన హంద్రీ-నీవా ప్రాజెక్టు నిర్మాణం నేటికీ నత్త నడకన సాగుతోందని విచారణ వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం మొదలైన తర్వాత మొత్తంగా 16 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు నిర్వహించినా ఈ ప్రాజెక్టు పురోగతి ముందగించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏది ఏమైనప్పటికీ ఆలస్యంగానైనా నేటికీ 3,250 క్యూసెక్కుల నీరు ప్రధాన కాలువలో ప్రవహించేలా కృషి చేసిన చంద్రబాబు నాయుడు కి బొజ్జా అభినందనలు తెలియజేశారు.ఈ ప్రాజెక్టు లక్ష్యం 6 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం... కానీ ఆ లక్ష్యంలో 15% ఆయకట్టుకు కూడా నీరు అందని పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా మొట్టమొదటి దశలో మొట్ట మొదటి పెద్ద రిజర్వాయర్ పందికోన రిజర్వాయర్ ద్వారా కరువు పీడిత పశ్చిమ కర్నూలు ప్రాంతంలో 61,400 ఎకరాలకు నీరు అందించాల్సింది. కానీ నేటికీ 10,000 ఎకరాలకు కూడా నీరు అందించలేని పరిస్థితి ఉందని తెలిపారు.
ఇదే సందర్భంలో కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 106 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపి కోనసీమ చేస్తామని 2014 నుండి ప్రకటన చేస్తూ వచ్చిన మీ ప్రభుత్వమే దీన్ని 66 చెరువులకు కుదించింది. నేడు 66 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని నింపడానికి ఏర్పాట్లు అన్నీ జరిగినా కేవలం నిర్వహణ సంబంధించిన ఏజెంట్లను ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంతం త్రాగు, సాగునీరు అందక కరువుతో అల్లాడుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల పూర్తిస్థాయి నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువల నిర్వహణ, చెరువులకు నీటి పంపిణీ నిర్మాణ సంస్థ ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించి డోన్, పత్తికొండ నియోజకవర్గాలలోని 66 చెరువులకు, పందికోన రిజర్వాయర్ ఆయకట్టుతో సహా హంద్రీ-నీవా ఆయకట్టుకు పూర్తిగా నీరు అందేలా చేయాలని చంద్రబాబునాయుడు గారికి బొజ్జా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం దీనికి తగినట్లుగా కార్యాచరణ చేపట్టి పూర్తి చేసిన రోజే "రైతుల మనసు నిజంగా పులకరిస్తుందని" బొజ్జా పేర్కొన్నారు.

# మట్టి మిద్దె కూలి చనిపోయిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

### కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్నకు 4.50 లక్షల మెగాచెక్క

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్):**
చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి మట్టిమిద్దె కూలి అక్కడికక్కడే నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందడం జరిగింది.సోమవారం పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా మృతుల కుటుంబ సభ్యులకు రూ. 4.50 లక్షల మెగా చెక్కును అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం, చిన్నవంగలి గ్రామంలో 2024వ సంవత్సరం, ఆగస్టు 2వ తేదీన భారీ వర్షాల వల్ల మట్టిమిద్దే కూలి (తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి) కుటుంబ యజమాని, భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి, నలుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. కాగా తల్లపురెడ్డి గురుశేఖర్ రెడ్డి రెండవ కుమార్తె ప్రసన్న ప్రొద్దుటూరులోని ప్రభుత్వ హాస్టల్లో చదువుతూ ఉండటంతో ప్రమాదం నుంచి బయటపడిందన్నారు. కుటుంబ సభ్యులందరూ మృతి చెందడంతో ఆమె దిక్కులేని విద్యార్థినిగా మిగిలిపోయింది. దీంతో కడప జిల్లా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కానగూడూరు బ్రాంచ్ వారు పిఎం ఎస్ బివై నుంచి రూ. 2 లక్షలు, మరియు పి ఎం జెజెవై నుంచి రూ. 2లక్షలు, క్రాప్ లోన్ యాక్సిడెంటల్ బీమాకు సంబంధించి రూ.50 వేలు, మొత్తం రూ.4.50 లక్షల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థిని ప్రసన్న, మరియు ఆమె అవ్వ ఆవుల రామసుబ్బమ్మకు అందజేయడం జరిగింది. ప్రసన్న చిన్న వయసులోనే కుటుంబ సభ్యులందరినీ కోల్పోయి ఒంటరి విద్యార్థినిగా ఉండడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రసన్న కడపలోని నారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోందని ఆమె చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రసన్న బాగా చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సంపాదించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ప్రసన్నకు ఆర్థిక సహాయం అందజేయడంలో కృషిచేసిన ఆళ్లగడ్డ ఆంధ్ర అక్షరాస్యత కేంద్రం వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆర్థిక సాయం అందజేసినందుకు జిల్లా కలెక్టర్ గారికి, అధికారులకు ప్రసన్న ఆమె అవ్వ కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులు బాధితుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదు

## ప్రజల సమస్యలు నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.
సోమవారం కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్వో లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చూపకుండా వేగవంతంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ పంపాలన్నారు.
ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలవ్యవధిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారంపై సీఎంఓ కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు.
ఇప్పటికే బియాండ్ ఎస్ఎల్ఏ ఉన్న దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వస్తుంటారని అధికారులు వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని సావధానంగా సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

### ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

నంద్యాల మండలం, నడిగడ్డవీధికి చెందిన షేక్ నబీరసూల్ తనకు సొంత ఇల్లు లేదని ప్రస్తుతం బాడుగ ఇంటిలో ఉంటూ ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నానని తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు
బండిఆత్మకూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా తనకు భూమి లేదని కానీ వేరే వాళ్ళ భూమి తన పేరు మీద చూపడంతో తన కుమార్తెకు ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం వర్తించలేదన్నారు. కావున తన పేరు మీద ఉన్న ఇతరుల భూమిని తొలగించి తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జి సమర్పించారు
నంద్యాల మండలం, కానాలగ్రామానికి చెందిన షేక్ ఖాజాబీ తన కుటుంబానికి చెందిన హౌసింగ్ మ్యాపింగ్ లో గుర్తు తెలియని వ్యక్తిని చేర్చడంతో తమకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని వెంటనే ఇతనిని మా హౌసింగ్ మ్యాప్ నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారుఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిబి వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛందంగా పౌష్టికాహారం అందించండి

### జిల్లాలో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగస్టు, 11( రిపబ్లిక్ న్యూస్) :-**
జిల్లాలో ఉన్న టిబి వ్యాధి గ్రస్తులకు స్వచ్ఛందంగా పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు చేయూత అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపునిచ్చారు.
సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో.. హెచ్ఐవి, సిఫిలిస్ మరియు టీబి వ్యాధి నిర్మూలనకు సంబంధించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో ఉన్న టిబి వ్యాధి గ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. టిబి వ్యాధిగ్రస్తుల శ్రేయస్సు కోసం ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ అనే పథకం ద్వారా తోడ్పాటు ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 800 మంది వ్యాధి గ్రస్తులకు నెలకు రూ.500/- చొప్పున తోడ్పాటు ఇవ్వడం జరుగు జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి వారు 30 మంది టిబి పేషెంట్లకు పౌష్టికాహారం ఇచ్చేలా దత్తత తీసుకున్నట్లు చెప్పారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కూడా స్వచ్ఛందంగా నమోదై వారి సహాయ సహకారాలు అందజేయాలన్నారు.జిల్లాలో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధి నిర్మూలనకు కూడా బాధ్యతాయుతంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా.. ప్రతి గ్రామం, మండలాల్లో, కళాశాలల్లో హెచ్ఐవి, సిఫిలిస్ వ్యాధిపై క్యాంపులు నిర్వహించి ప్రజలకు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఎటువంటి అనుమానాలు ఉన్నా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో లేదా సామాజిక కేంద్రాల్లో పరీక్షలు చేయించుకోవాలన్నారు.అనంతరం హెచ్ఐవి నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, అదనపు డిఎంహెచ్ఓ శారద తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన క్యాన్సర్ వైద్య సదస్సు

**. ఐఎంఏ నంద్యాల, ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆస్పత్రి, నంద్యాల గైనకాలజీ సొసైటీ,అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త నిర్వహణ**

**. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు: డాక్టర్ సి.ఎస్.కె. ప్రకాష్, కర్నూలు ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్.**

**. వైద్యులు వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక పరిజ్ఞానం పెంచుకోవాలి: డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు**

**నంద్యాల ఆగస్టు 11( రిపబ్లిక్ న్యూస్) :**
ఉదయానంద ఆసుపత్రి అయిదవ వార్షికోత్సవం సందర్భంగా ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి నిర్వహణలో, ఐఎంఏ నంద్యాల, నంద్యాల గైనకాలజీ సొసైటీ, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి సమావేశ మందిరంలో "గర్భాశయ క్యాన్సర్ చికిత్స: ఆధునిక వైద్య విధానాలు " అంశంపై నిర్వహించిన వైద్య సదస్సు విజయవంతమైంది.
ఈ సందర్భంగా ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కర్నూలు లోని రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ సీ.ఎస్.కె. ప్రకాష్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ అధికార పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు రాష్ట్రస్థాయి క్యాన్సర్ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తించగలిగితే, ఔషధాలు,శస్త్ర చికిత్స,రేడియేషన్ విధానాలతో నయం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తించడానికి విస్తృత స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అవసరమన్నారు. ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ప్రారంభించిందని చెప్పారు. కర్నూలులో అత్యంత ఖరీదైన పరికరాలతో, వసతులతో క్యాన్సర్ ఆసుపత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు నిరంతర వైద్య విద్యా సదస్సులకు హాజరై ఆధునిక వైద్య పరిణామాలు తెలుసుకోవాలని తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం, సరైన సమయంలో అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ వైద్యులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోవడం తప్పనిసరని,ఆ సమయంలో వైద్య విద్యా సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్లు చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు కలిగి ఉండడం అవసరం అన్నారు. రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోకుండా వైద్య చికిత్సలు చేయడం చట్ట వ్యతిరేకమన్నారు.



వైద్య సదస్సులో ప్రసంగిస్తున్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ

ఉదయానంద ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఉదయానంద కార్కి నోస్ క్యాన్సర్ ఆసుపత్రి లో అన్ని రకాల అత్యాధునిక క్యాన్సర్ శస్త్ర చికిత్స వసతులను ఏర్పాటు చేశామని, అన్ని విభాగాలకు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు ఆసుపత్రిలో సేవలందిస్తున్నారని అన్నారు.ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత చికిత్సలు కూడా అందిస్తున్నామని అన్నారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల గైనకాలజీ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ, కోశాధికారి డాక్టర్ సునీత, ఐ ఎం ఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన పాల్గొన్నారు.
సదస్సులో ప్రసంగించిన వైద్య నిపుణులు:
ఈ సదస్సులో గర్భాశయ క్యాన్సర్ కు సంబంధించిన వివిధ అంశాలపై
ఉదయానందా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, శాంతిరాం వైద్య కళాశాల గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ హిందుమతి, శాంతిరాం వైద్య కళాశాల రేడియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ లలిత, బెంగళూరు ఫోర్టిస్ క్యాన్సర్ ఆసుపత్రి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ అమెరికన్ పెథాలజీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ దినకర్, ఉదయానంద మెడికల్ ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ సుస్మిత, ఉదయానంద లాప్రోస్కోపిక్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నాగ సుదర్శన్ రెడ్డి, ఉదయానంద రేడియోథెరపీ నిపుణులు డాక్టర్ సురేఖ రెడ్డి, ఉదయానంద గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ గీతావాణి, కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల రేడియేషన్ క్యాన్సర్ విభాగం అధిపతి డాక్టర్ నిహారిక, ఉదయానంద రేడియేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సమీర్, ఉదయానంద పెయిన్ క్లినిక్ నిపుణులు డాక్టర్ సంపత్, డాక్టర్ పురోహిత్ మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా హాజరైన వైద్య ప్రతినిధులకు వివరించారు.
ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన సదస్సులో నంద్యాల, పరిసర ప్రాంతాల నుండి 300 మంది వైద్యులు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No./2023/87888



# నిరుపేద కుటుంబానికి మానవతా సాయం

## జిఎంఆర్ ఫౌండేషన్ గుబ్బపు వచ్చేందర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామం వాలు నాయక్ తాండాకు చెందిన రాథోడ్ మౌనిక అనే నిరుపేద కుటుంబానికి, లిజిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు అనుముల తుకారాం ఉమా సింగ్, గోరక్ నరేష్, మధు, గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పనలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధార్థ్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, వివేకానంద స్వామి, అనిల్, పాండు, రమేష్, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లేబర్ కార్డులపై పెద్ద చర్య

## -లేబర్ ఆఫీసును తాకిన జిఎంఆర్ ఫౌండేషన్ టీం



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి జిఎంఆర్ టీం ముందడుగు వేసింది. లేబర్ ఆఫీసును సందర్శించిన టీం సభ్యులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను కలసి కొన్ని రోజులుగా పెండింగ్‌లో ఉన్న లేబర్ కార్డులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, కొత్త లేబర్ కార్డుల కోసం అనేక దరఖాస్తులను కూడా అందజేశారు. ఈ సందర్శనలో 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం, శ్రీనివాస్ సాగర్, అభి పవర్, హనుమాన్లు, మల్లేష్, సాయి కుమార్ తదితరులు పాల్గొని కార్మికుల హక్కుల కోసం తమ అండగానూ నిలిచారు.

# ఇసుక అనుమతులను ఇవ్వద్దు

## కలెక్టర్ కి వినతి పత్రం అందించిన విశ్వనాధ్పూర్ గ్రామస్తులు



**యాలాల ఆగస్టు 11 (రిపబ్లిక్ న్యూస్)**
మా గ్రామం పరిసర గ్రామాల చుట్టూ ప్రవహించే కాగ్న నది పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అనుమతులు ఇవ్వవద్దని, ఇచ్చిన పర్మిషన్లను వెంటనే రద్దు చేయాలని పలు గ్రామాల ప్రజలు కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో యాలాల మండలానికి చెందిన యాలాల్, విశ్వనాధ్పూర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను కలిసి కాగ్న నది నుంచి ఇసుక తరలింపు పర్మిషన్ ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ యాలాల మండలం లో బోరు బావి ,కాగ్న నది జలాల తో పంటలను సాగు చేసుకుంటారని తెలిపారు. అభివృద్ధి పేరు మీద కాగ్న నది ఇసుకను తరలించడం ద్వారా భూగర్భ జలాలు ఎండు ముఖం పట్టి బోరలో నీరు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఇచ్చిన పర్మిషన్ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అక్రమార్కులకు ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పేర్కొన్నారు. ఇసుక తరలింపు వల్ల పక్కనే ఉన్న శివసాగర్ ప్రాజెక్టు చట్టంకు నష్టం వాటిలే ప్రమాదం ఎక్కువ ఉందని ఇచ్చిన పర్మిషన్లను కూడా వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు కలెక్టర్ తో తెలియజేశారు. విజ్ఞప్తి చేసిన వారిలో యాలల మాజీ జడ్పిటిసి శ్రీనివాస్, మరియు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ భాస్కరాచారి ,నాగప్ప మాధవరెడ్డి, బాసిర్ తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో సాకారం కానున్న ఎల్లారెడ్డి ప్రజల చిరకాల కోరిక బస్ డిపో కల



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
ఎల్లారెడ్డిలో బస్ డిపో ఏర్పాటు కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతిపత్రం అందజేశారు. ఇటీవల 5 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త బస్ స్టాండ్‌ను నిర్మించి ప్రజల వినియోగానికి అందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ , నియోజకవర్గంలో ప్రజా రవాణా సౌకర్యాలను విస్తరించేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిశారు. ఈ సందర్భంగా బస్సుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి, బాన్సువాడ మరియు కామారెడ్డి %=ుజ% డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేసి, ఎల్లారెడ్డికి 10 అదనపు కొత్త బస్సులను కేటాయించారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి 10 కొత్త బస్సులు రానున్నాయి. మూడు దశాబ్దాల క్రితం డిపో నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో బస్ డిపో ఏర్పాటు ఎల్లారెడ్డి ప్రజల ఎన్నో ఏళ్ల కల. అవసరమైన అన్ని అనుమతులు సిద్ధంగా ఉండగా, నేడు సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతిపత్రం అందజేయగా, వారు సానుకూలంగా స్పందించారు.

# పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కంది మండలం బ్యాతోల్ శివారులో నిబంధనలు ఉల్లంఘించి నిల్వ చేసిన 150 కిలోల పేలుడు పదార్థాలను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. క్రషర్ కంపెనీలకు చెందిన ఈ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వాటి నిల్వ విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సత్తయ్య గౌడ్ తెలిపారు. ఈ దాడుల్లో తహసిల్దార్ రవికుమార్ కూడా పాల్గొన్నారు.

# ప్రజావాణికి 40 ఫిర్యాదులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి హాజరైన 40 మంది తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి యంత్రాంగం చర్యలు ప్రారంభించింది.

# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ గారి జన్మదినం సందర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు కేక్ కట్ చేయించి శాలువాతో సమానంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విట్టల్,మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, కుమ్మ శేఖర్, చింటూ నరేష్, రమేష్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘాతో భద్రతా వలయం బలోపేతం చేస్తున్న జిల్లా పోలీసులు.





**చిత్తూరు (రిపబ్లిక్ న్యూస్) ఆగస్టు 11.**అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ శ్రీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు గారి ఆదేశాల మేరకు సంబంధిత సబ్-డివిజన్ డి.ఎస్పీ ల ఆధ్వర్యంలో డ్రోన్ ల తో, చిత్తూరు జిల్లా అంతటా నిర్మానుష్యమైన ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్న చిత్తూరు జిల్లా పోలీసులు. ఈరోజు డ్రోన్ నిఘా సందర్భంగా, చిత్తూరు %×% టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంబయ్యకండ్రిగలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను కాపాడడంలో భాగంగా, చిత్తూరు పోలీసులు ఆధునిక డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, బహిరంగ ప్రదేశాలు వంటి నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, ఈవ్ టీజింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నేర నియంత్రణలో భాగంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై 24 గంటల పర్యవేక్షణ జరుగుతోంది. కావున ఎవరైన చట్ట వ్యతిరేక మరియు క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పోలీసుల హెచ్చరికలు జారీ చేసారు.

# హైదరాబాద్- షేక్‌పేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేషనల్ డీవార్మింగ్ డే ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..






**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
ఎన్‌డీడీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1-19 సంవత్సరాల వయసున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్న ఆరోగ్యశాఖ..రాష్ట్రవ్యాప్తంగా నేడు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నాం.రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాంసుమారు 98 లక్షల మంది చిన్నారులకు మాత్రలు పంపిణీ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాంలిచిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్త హీనతను అధగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడుతాయి. 1-19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్ర వేసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి.

# బీసీలపై సవతి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - బీజేపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 12రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం సవతి తల్లి తన సవతి పిల్లలపైన సవతి ప్రేమా ఎలా చూపిస్తుందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీల పైన సవతి ప్రేమ చూపిస్తుందని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎలక్షన్స్ కంటే ముందు అడ్డగోలుగా, ఇష్టానుసారంగా తలా తోక లేని గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చారు, అలాగే కామారెడ్డిలో డిక్లేర్ చేసిన బీసీ రిజర్వేషన్ ఎంతవరకు సాధ్యమవుతుందని తెలుసుకోకుండా తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పుడు బిజెపి పైన ఏడవడం ఎంతవరకు కరెక్ట్ అని జ్యోతి పండాల్ కాంగ్రెస్ లీడర్స్ నీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి డిక్లరేషన్ తెలిసి చేశారా తెలియక చేశారా అన్న అంశం కాంగ్రెస్ వాళ్ళకి తెలియాలి. జనవరి 1, 1979 నాడు అప్పటి సెంట్రల్ గవర్నమెంట్ ఒక కమిషన్ ని బీ.పీ మండల్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్టికల్ 340 ప్రకారం ఎవరైతే బీసీలు సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా వెనుకబడి ఉంటారో వాళ్ళందరినీ సర్వే చేసి రిపోర్ట్ సబ్మిట్ చేయాలని కమిషన్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమిటీ వాళ్లు సర్వే చేసి డిసెంబర్ 31, 1984 సెంట్రల్ గవర్నమెంట్ కి రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ఆ రిపోర్ట్ ప్రకారము బీసీలకు 27% రిజర్వేషన్ ఇవ్వాలని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. 1979లో ఏదైతే గవర్నమెంట్ రూలింగ్ లో ఉండెనో ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత 1980లో కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రావడం జరిగింది, కాంగ్రెస్ గవర్నమెంట్ 1989 వరకు అధికారంలో ఉండడం జరిగింది కానీ ఈ పదేళ్ల కాలంలో రాజీవ్ గాంధీ గారు గాని సోనియా గాంధీ గారు గాని ఈ రిపోర్టు పైన ఎలాంటి స్పందన తెలియజేయలేదు. 1990లో మళ్ళీ కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారం కోల్పోయిన తర్వాత 1990లో అప్పటి ప్రధానమంత్రి అయిన వీ.పీ సింగ్ గారు ఈ మండల్ కమిటీ వారు ఏదైతే రిపోర్టు ఇవ్వడం జరిగిందో ఆ రిపోర్టు ప్రకారము 27% రిజర్వేషన్ ఇవ్వాలని వారు నిర్ణయించుకొని రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావడం జరిగింది. అయితే ఈ రిజర్వేషన్స్ ని అమల్లోకి తీసుకురావడం వల్ల దేశంలో ఉన్న అప్పర్ క్యాస్ట్ వాళ్ళు నిరసనలు చేపట్టడం జరిగింది. అయితే ఇంద్రా సాన్నే అనే పిటిషనర్ సుప్రీంకోర్టులో కేసు వేయడం వల్ల, సుప్రీంకోర్టు ఇంద్రా సాన్నే %జం% యూనియన్ ఆఫ్ ఇండియా అనే కేసులో, 50% కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇవ్వకూడదు అని సుప్రీంకోర్టు ఒక తీర్పును ఇవ్వడం జరిగింది. అలాగే మన భారత రాజ్యాంగంలో మూడు గవర్నమెంటల్ మిషనరీస్ ని అమలులోకి తీసుకురావడం జరిగింది (లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ అండ్ జ్యుడిషియరీ). అయితే పార్లమెంట్లో ఏదైతే బిల్లు పాస్ చేయడం జరుగుతుందో ఆ బిల్లు భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుంది అన్నప్పుడు సుప్రీంకోర్టు దాన్ని పరిశీలించడం జరుగుతుంది. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ సమానత్వం ఉండాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ లిమిట్ ని విధించడం జరిగింది. ఇప్పుడు బిజెపి గవర్నమెంట్ బిసి రిజర్వేషన్ ని ఆమోదించిన కూడా సుప్రీంకోర్టు దాన్ని తిరస్కరించడం జరుగుతుంది.
ఒకవేళ 50% కంటే ఎక్కువ రిజర్వేషన్ ఇవ్వాలనుకున్నప్పుడు చాలా చాలా స్పష్టమైన మరియు న్యాయపరమైన అలాగే స్టాటిస్టికల్ డేటాని చూపిస్తూ మన రాష్ట్రంలో బీసీలు ఎలా అణిచివేయబడుతున్నారు, వాళ్ళకి ఎలా అన్యాయం జరుగుతున్నది అని ఇలాంటి అంశాలన్నీ కూడా న్యాయస్థానానికి ఇచ్చినప్పుడు మాత్రమే బిసి రిజర్వేషన్నీ ఆమోదించడం జరుగుతుంది.
మీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కాస్ట్ సర్వే చేశామని చెప్పడం జరుగుతుంది కానీ ఆ రిపోర్ట్ ని ఎందుకు బయట పెట్టడం లేదని జ్యోతి పండాల్ కాంగ్రెస్ లీడర్స్ ని ప్రశ్నించడం జరిగింది. ఆ రిపోర్టు బయట పెట్టినప్పుడు మాత్రమే మీరు ఎంత బాగా సర్వే చేశారని తెలుస్తుంది. తీన్మార్ మల్లన్న గారు కూడా బీసీ సర్వే కరెక్ట్ గా జరగలేదు బీసీల జనాభాని తక్కువ చేసి చూపించడం జరుగుతుంది అని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ వారు తీన్మార్ మల్లన్న నీ సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే బీసీ సర్వే అవ్వకముందే బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి ఎలా ప్రవేశపెడతారు? ఈ అడ్డిమారి గుడ్డి బిసి సర్వే ని ఆధారం చేసుకొని బిజెపి ప్రభుత్వం గానీ సుప్రీంకోర్టు గాని ఎలా ఆమోదిస్తుంది అని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బీసీలు తగిన బుద్ధి చెబుతారనే భయంతో బీసీల పైన సవతి ప్రేమ చూపిస్తూ ఢిల్లీలో నిరసన తెలియజేయడం చూస్తుంటే, బట్ట కాల్చి బిజెపి పైన వేయాలన్న ఉద్దేశం చాలా చాలా స్పష్టంగా అర్థమవుతుందని జ్యోతి పండాల్ వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాల వరకు భారతదేశంలో రూలింగ్ లో ఉండే మరి అప్పుడు బీసీల పైన ఈ ప్రేమ ఎక్కడ పోయింది, కొత్తగా ఈ ప్రేమ ఇప్పుడు ఎప్పటినుంచి పుట్టుకొచ్చిందో తెలియజేయాలని జ్యోతి పండాల్ ప్రశ్నించడం జరిగింది.
మీ సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఇది సుప్రీంకోర్టు ఆమోదించదు మరియు 9%ష్ట% షెడ్యూల్లో కూడా చేర్చడం చాలా కష్టమైన విషయం అని తెలిసి కూడా బీసీల సింపతి కోసం మరియు బీసీల ఓట్ల కోసం ఈ సవతి ప్రేమ చూపించడం జరిగిందని చాలా చాలా స్పష్టంగా అర్థమవుతుంది. కాంగ్రెస్ లో ఉన్న బీసీలు మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇలాగే మద్దతు తెలిపితే మిమ్మల్ని ఇలానే మోసం చేస్తూ మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండేలా చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. కావున కాంగ్రెస్ లో ఉన్న బీసీలు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసే మోసాన్ని తెలుసుకోవాలని మరియు తెలుసుకుంటారని ఆశిస్తున్నానని జ్యోతి పండాల్ అన్నారు.